## విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121

ఎడిటర్ పెనగొండ సతీష్



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964
akankshanews.com
తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబుబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 108 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శనివారం 6 డిసెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00


# భారత్, రష్యాల శాంతి మార్గం



- భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే
- దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ



(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 : శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే

2లో

- ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా
- నిధులు, అనుమతుల కోసం సిఎంగా నా బాధ్యత
- నాకు ఓపిక ఉంది..కొట్లాడే దమ్ముంది
- నర్సంపేట సభలో సిఎం సంచలన వ్యాఖ్యలు

## రాష్ట్రం కోసం ఎన్నిసార్లైనా
# ఢిల్లీ వెళతా

(ఆకాంక్ష న్యూస్)



వరంగల్, డిసెంబర్ 5 : ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది.

2లో

## సాయి ఈశ్వర్ మరణానికి
# ప్రభుత్వానిదే బాధ్యత

- బిసి రిజర్వేషన్లతో మోసం వల్లే అతను ఆత్మహత్య
- అతని కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు డిమాండ్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 5 : సాయిఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యతని బిఆర్ఎస్ ఆరోపించింది. బిసి రిజర్వేషన్ల పేరుతో మోసం చేయడం వల్లనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శించింది. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్

2లో

## సిఎం నిర్ణయంపైనే
# రాజీనామా ఆధారం

- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం వ్యాఖ్యలు

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, డిసెంబర్ 5 : రాజీనామాపై ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజీనామా అంశాన్ని సీఎం నిర్ణయంతో ముడిపెట్టాడు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే రాజీనామా చేయమని వెనకాడనన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఫైట్ చేయడం, గెలవడం తన రక్తంలోనే ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌నగర్, నారాయణగూడలో రూ. 1.40కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ, రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అనర్హత

2లో

## ప్రతి పేదవాడికి
# ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం


- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్తుల నివాసాలు
- హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 5 : తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు.వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని

2లో



## బిఆర్ఎస్ పాలనలో
# అభివృద్ధిని గాలికి వదిలేశారు

- ఫామ్‌హౌజ్‌లు కట్టుకుని వేలకోట్లు వెనకేసుకున్నారు
- వరివేస్తే ఉరి అని రైతులను బెదిరించారు
- సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం
- రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాం
- రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం
- 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం
- ఉచిత విద్యుత్‌కు పేటెంట్ కాంగ్రెస్ మాత్రమే
- హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి చేస్తున్నాం
- ప్రజాపాలన విజయోత్సవ సభలో సిఎం రేవంత్ రెడ్డి
- నర్సంపేటలో రూ.532 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



(ఆకాంక్ష న్యూస్)

వరంగల్, డిసెంబర్ 5 : బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా గత పదేళ్లలో భారీగా ఆస్తులు సంపాదించారు.. కానీ ఈ ప్రాంతం అభివృద్ధిని గాలికి వదిలేశారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం.. వ్యవసాయాన్ని

2లో

## ఎవరిని సంప్రదించకుండానే
# లేబర్ కోడ్లు

- కేంద్రం తీరుపై మండిపడ్డ మాజీ ఎంపి వినోద్

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, డిసెంబర్ 5 : కేంద్ర ప్రభుత్వం ఎవరిని సంప్రదించకుండానే నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. బీఆర్టీయూ అధక్షుడు రాంబాబు యాదవ్‌తో కలిసి శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక చట్టాలను కుదించి 29 కు పరిమితం చేసి నాలుగు లేబర్ కోడ్స్‌ను తెచ్చిందని మండిపడ్డారు. కార్మిక

2లో

# హిడ్మాను విజయవాడలో పట్టుకెళ్ళి కాల్చారు

- కలప వ్యాపారులే సమాచారం ఇచ్చారు
- దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి మాతోనే ఉన్నారు
- వికల్ప్ పేరుతో మరో లేఖ విడుదల

(ఆకాంక్ష న్యూస్)


విశాఖపట్టణం, డిసెంబర్ 5 : మావోయిస్టు పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి వికల్ప్ పేరుతో మరో సంచలన లేఖ విడుదల చేసింది. ఇటీవల పోలీసులు హిడ్మాను ఎన్‌కౌంటర్ చేసిన విషయం తెలిసిందే. హిడ్మా ఆచూకీ గురించి దేవ్‌జీ పోలీసులకు చెప్పి ఉంటారనే వార్తలు పార్టీ ఖండించింది. 'దేవ్ జీతో పాటు మళ్ళా రాజిరెడ్డి మాతోనే ఉన్నారు.. లొంగిపోవటానికి వారు ఎలాంటి ఒప్పందము కుదుర్చుకోలేదు.. హిడ్మా సమాచారాన్ని దేవ్ జీ పోలీసు లకు చెప్పాడు అనేది పూర్తిగా అవాస్తవం.. హిడ్మా హత్యకు నలుగురు వ్యక్తులే కారణం.. అడవి నుంచి బయటికి వచ్చిన కోసాల్ అనే వ్యక్తి హిడ్మా హత్యకు ప్రధాన కారణం.. విజయవాడకు చెందిన కలప వ్యాపారితోపాటు


2లో











# భారత్, రష్యాల శాంతి మార్గం

మొదటిపేజీ తరువాయి

విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్–రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా–రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు. కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తనపర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం,మానవత్వంపై మహాత్మాగాంధీఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

# రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా

మొదటిపేజీ తరువాయి



విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుందని సిఎం రేవంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క–సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహారావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే ప్రక్రియ మొదలవుతుంది. అభివృద్ధిపథంలో సాగాలంటే ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నాం అని వివరించారు. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్టాల్లో నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూ సేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క, సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణమవుతోందని, అదే తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికీ రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 20 వేల కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నాం. ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, బస్సులకు యజమానులుగా.. ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. ఇంటి ఆడబిడ్డకు చీరె పెట్టడం ఒక సంప్రదాయం. ఇంట్లో సొంత సోదరుడి తరహాలో ప్రతి ఏటా సారె పండుగ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీర అందిస్తున్నాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరె చేరాలి. రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నాకు చీర రాలేదని అనొద్దు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తయ్యాక, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపాలిటీల్లో చీరె అందజేస్తాం. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందన్నారు.

# హైకోర్టుకు హైడ్ర కమిషనర్ రంగనాథ్ క్షమాపణ

మొదటిపేజీ తరువాయి

27న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే బాచుపల్లిలో అత్యవసర పనులు ఉన్నందున హాజరుకాలేకపోతున్నానని.. మినహాయింపు కోరుతూ రంగనాథ్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావులతో కూడిన ధర్మాసనం నవంబర్ 27న విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది స్వరూప్ ఊరిళ్ల వాదనలు వినిపిస్తూ తప్పనిసరి అధికారిక విధులతోపాటు, తన హాజరుతో కోర్టును ఇబ్బంది పెట్టరాదన్న కారణంగా మినహాయింపు కోరుతున్నారనగా ధర్మాసనం తీవ్రంగా స్పందిస్తూ ఆయన కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు తెలియజేస్తున్నామని వ్యాఖ్యానించింది. కోర్టు తలచుకుంటే ధిక్కరణను ఎదుర్కొంటున్న కమిషనర్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టులో నిలబెట్టగలదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించింది. హాజరు మినహాయింపునకు నిరాకరిస్తూ కమిషనర్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది. ఈక్రమంలో శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా హైకోర్టు ఎదుట హాజరై క్షమాపణలు చెప్పారు.

# నామినేషన్ల తీరును పరిశీలించిన అబ్జర్వర్

(ఆకాంక్ష న్యూస్)

మెదక్,డిసెంబర్5 : నామినేషన్ల నిర్వహణపై సంబంధిత అధికారులు మరింత శ్రద్ధ వహించాలని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ భారతి లక్‌పతి నాయక్ అన్నారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో పంచాయతీ ఎన్నికల మూడో విడత నామినేషన్ల చివరి రోజు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు భారతి లక్‌పతి నాయక్ ఆకస్మికంగా పరిశీలించారు.కౌంటర్ల వద్ద నామినేషన్ ప్రక్రియను గమనించిన ఆమె, ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ ఇప్పటివరకు వచ్చిన నామినేషన్ల సంఖ్య ఎంత, అభ్యర్థులకు టోకెన్ విధానం ఎలా అమలు చేస్తున్నారని, పత్రాల పరిశీలన ఎలా జరుగుతుందో వివరంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, అభ్యర్థులు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలపై కూడా ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణలో మరింత శ్రద్ధ వహించాలని ఆమె ఆదేశించారు. ఆమె వెంట ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ కమలాద్రి, డియస్‌పి నరేందర్ గౌడ్, సీఐ రంగా కృష్ణ, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ఎంపీఓ తిరుపతి రెడ్డి, ఎస్సై మధుకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధిని గాలికి వదిలేశారు

మొదటిపేజీ తరువాయి

లాభసాటిగా మారుస్తూ.. వరికి ప్రోత్సాహకాలిచ్చామని తెలిపారు. సన్న వడ్లుల పండిస్తే 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్ పేటెంట్ మా పార్టీదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలకులు ఫాంహౌస్ లు కట్టుకున్నారు, విమానాలు కొన్నారు.. ఉద్యమగడ్డ వరంగల్ కు మాత్రం ఏమీ ఇవ్వలేదని ఘాటు విమర్శలు చేశారు. గత పాలకులు రైతు రుణమాఫీ చేయలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసింది.. రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం.. 3 కోట్ల 10 లక్షల మందికి ఈ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వరంగల్ విమానాశ్రయం కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క ఎయిర్‌పోర్టు ను కూడా సాధించలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో పర్యటించారు. రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారు. కాకతీయ యూనివర్సిటీ పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయి. తెలంగాణ వస్తే.. సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ జిల్లా ప్రజలు ఆశించారు. కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదు. మీ ఓటునే ఆయుధంగా మార్చి.. గడీల పాలనను కూల్చారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోంది. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారు. ఈ ప్రభుత్వం మాత్రం.. రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోంది. కాంగ్రెస్ వస్తే.. కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారు. రైతు బంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక.. రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్‌కు మాత్రమే. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద ఇచ్చాం. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా.. 3.10 కోట్ల మంది లబ్దిదారులకు సన్నబియ్యం ఇస్తున్నాం. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించాం. సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం అని సీఎం అన్నారు. రేవంత్ తో సహా వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి. వరంగల్ ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు సీఎం రేవంత్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సంపేటపై వరాల జల్లు కురిపించారు సీఎం రేవంత్. రూ.532.24 కోట్లతో నర్సంపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ÷ఔ.82.56 కోట్లతో హన్మకొండ–నర్సంపేట–మహబూబాబాద్ రోడ్డు విస్తరణ, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.17.28 కోట్లతో నర్సంపేట– పాఖాల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 56.40 కోట్లతో నర్సంపేట నుంచి నెక్కొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 20 కోట్లతో నర్సంపేట పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి పేదవాళ్లకు ఇచ్చారు.. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చి పేదల్ని మోసం చేశారు.. పేదల ఆత్మ గౌరవం పెంచేందుకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ కు ఏమేమి ఉన్నాయో వరంగల్ కు కూడా అవే తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మార్చి 31 లోపల వరంగల్ లో ఎయిర్ పోర్టును ప్రారంభించుకుంటామన్నారు. వరంగల్ లో అండర్ డ్రైనేజ్, ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించుకుంటాం.. సౌర విద్యుత్ ని ఉత్పత్తి చేసే బాధ్యతను మహిళలకు అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# ఎవరిని సంప్రదించకుండానేలేబర్ కోడ్లు

మొదటిపేజీ తరువాయి

వర్గాలు ఈ కొత్త లేబర్ కోడ్స్‌పై ఆందోళనగా ఉన్నాయన్నారు. చట్టాలు పాస్ చేసే ముందు కార్మికు వర్గాల అభిప్రాయాన్ని కేంద్రం తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాలకు నిబంధనలు రూపొందించే క్రమంలో ఇప్పుడు కేంద్రం అభిప్రాయం చెప్పమంటున్నది. బీఆర్ఎస్ పార్టీ తరపున లేబర్ కోడ్‌లపై అభిప్రాయాలు సేకరించి ఓ నిర్ణయం తీసుకునేందుకు రేపు తెలంగాణ భవన్‌లో ఉదయం పదకొండు గంటల నుంచి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

# సాయి ఈశ్వర్ మరణానికి ప్రభుత్వానిదే బాధ్యత

మొదటిపేజీ తరువాయి

మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తీన్మార్ మల్లన్నను కలవడానికి వెళ్లిన సాయిఈశ్వర్ గురువారం సాయంత్రం.. ఆయన ఆఫీసు ముందు పెట్రోల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు ÷రిరజన్, పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న వారు మంటలను ఆర్పివేసి సాయిఈశ్వర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయిఈశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు.

# సీఎం నిర్ణయంపైనే రాజీనామా ఆధారం

మొదటిపేజీ తరువాయి

వేటు అంశంపై దానం స్పందించారు. రాజీనామా ప్రస్తావన ఇంకా రాలేదు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. నాకు ఎన్నికలు కొత్త కాదు.. ఇప్పటికి 11 సార్లు కొట్లాడిన చరిత్ర ఉంది. అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. నా వాదనలు వినిపిస్తానని అన్నారు. రేవంత్‌రెడ్డి మరో పదేళ్లు సీఎంగా కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. రైజింగ్ తెలంగాణ కోసం తలపెట్టిన గ్లోబల్ సమ్మిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా నిర్వహిస్తుందని దానం నాగేందర్ అన్నారు.అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుతుందని గుర్తు చేశారు. 'సుప్రీంకోర్టులో అప్పీల్ చేశా.. కేసు కోర్టులో పెండింగ్ ఉంది.. స్పీకర్ దగ్గర కూడా అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉంది.. సుప్రీంకోర్టులో నా వైపు నుంచి వాదనలు వినిపిస్తా.. సందర్భాన్ని బట్టి రాజీనామాపై నిర్ణయం తీసుకుంటా.. సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటా.. ఎన్నికలు ఎదుర్కోవడం నాకు కొత్తేం కాదు.. ఎన్నో ఎన్నికలు చూశా.. 11 సార్లు కొట్లాడిన చరిత్ర నాది. రేవంత్ రెడ్డి మరో పదేళ్ల పాటు సీఎంగా కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని వ్యాఖ్యానించారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. హిల్ట్‌పాలసీ పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# హిడ్మాను విజయవాడలో పట్టుకెళ్ళి కాల్చారు

మొదటిపేజీ తరువాయి

ఫర్నిచర్ వ్యాపారి, మరో కాంట్రాక్టర్ కారకులు. అక్టోబర్ 27న చికిత్స కోసం కలప వ్యాపారి ద్వారా హిడ్మా విజయ వాడకు వెళ్ళాడు.. ఆ సమాచారాన్ని పోలీసులకు చేరవేయడంతోనే 13 మందిని పట్టుకొని హత్య చేశారు. హత్యను కప్పిపుచ్చేందుకు మారేడుమల్లి రంపచోడవరం ఎన్‌కౌంటర్లు కట్టు కథ అల్లారు.. హిడ్మా హత్య ఒక ఏపీ పోలీసులు చేసిన ఆపరేషన్ కాదు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేసిన జాయింట్ ఆపరేషన్ ఇది.. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని శపథం చేస్తున్నాం..' అని లేఖలో పేర్కొన్నారు.

# సాయి ఈశ్వరు కుటుంబానికి మాజీమంత్రుల పరామర్శ

మొదటిపేజీ తరువాయి

చేసిందని అన్నారు. అధికార పార్టీ నేతల దౌర్జన్యాలకు నిర్మల్ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి భర్త రవీందర్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. నల్లగొండ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి భర్తను మంత్రి కోమటిరెడ్డి అనుచరులు కిడ్నాప్ చేసి మూత్రం తాగించారని పేర్కొన్నారు. జనాభాలో సగభాగం ఉన్న బీసీలు ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీసీ బిడ్డలు ఆవేశాలకు గురై బలవన్మరణాలకు పాల్పడవొద్దని కోరారు

# హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

మొదటిపేజీ తరువాయి

కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లై ÷ల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

# విదేశాలలో ఉన్నత విద్య చదివేందుకు అవగాహన తరగతులు

## – బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎం.రవికుమార్

పెద్దపల్లిబ్యూరో ,డిసెంబర్05(ఆకాంక్ష) : కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్స్ లో ఐఈఎల్ టీఎస్ (ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సిస్టమ్) ట్రైనింగ్ క్లాసులకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్. రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.విదేశాలలో ఉన్నత విద్య చదివేందుకు స్కాలర్ షిప్ లు పొందటానికి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఈ తరగతులకు హాజరయ్యేందుకు ఆసక్తి ఉన్న ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన డిగ్రీ పూర్తయిన విద్యార్థిని ,విద్యార్థులు డిసెంబర్ 21వరకు టీజీ బీసీ స్టడీ సర్కిల్ వెబ్ సైట్ %షషఙ్.ౠఎషర్బ‌సఎషఅతీష్రీవ.ఎౠౠ.ౠశీజ.అఅ% ద్వారా అప్లై చేసుకోవాలని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 040–24071178, 0878– 2268686 ఆఫీస్ వేళలో సంప్రదించాలని డైరెక్టర్.ఎం.రవికుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో లలిత సహస్ర పారాయణ పఠనం



నాగర్ కర్నూల్.డిసెంబర్ 05(ఆకాంక్ష) : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శుక్రవారం లలితా సహస్ర పారాయణ పఠనం భక్తిశ్రద్ధలతో జ్ఞాన సరస్వతి పారాయణ కమిటీ సభ్యులు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ కుమార్ శర్మ తెలిపారు.భక్తులు సామూహికంగా లలితా సహస్ర పారాయణ పఠనం, మణిద్వీప వర్ణన, లింగాష్టకం, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థప్రసాదాలతో పాటు నిత్య అన్న ప్రసాద శాలలో సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలకపల్లి బీసీ గురుకులంలో నాల్సా అవగాహన కార్యక్రమం




నాగర్‌కర్నూల్,డిసెంబర్ 5(ఆకాంక్ష) :రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నాగర్‌కర్నూల్ చైర్మన్, సెక్రటరీ మార్గదర్శకాల్లో భాగంగా మహాత్మ జ్యోతిబా ఫూలే బీసీ గురుకుల రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో నాల్సా ఆధ్వర్యంలో మానసిక వైఫల్యం మరియు మేధో వైకల్యం గల వ్యక్తుల హక్కులపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ శ్రీరామ్ ఆర్య మాట్లాడుతూ వికలాంగులపై సమాజం వివక్ష చూపకూడదని, మానవతాభావంతో అండగా ఉండాలని సూచించారు. వికలాంగుల హక్కుల చట్టం%-%2016ను భారత పార్లమెంట్ ఆమోదించిందని, దానిని అమలు చేయడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. వ్యక్తులలో ఉండే తేడాలను సహజ వైవిధ్యంగా అంగీకరించి, గౌరవించడం సమాజం నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వైకల్యం గల వ్యక్తులపై హింస, అవమానం, క్రూరత్వం ప్రదర్శించిన వారికి చట్టపరంగా జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు వంటి సందర్భాల్లో వికలాంగులకు సమాన రక్షణ, భద్రత కల్పించడం ప్రతి ప్రభుత్వ సంస్థ బాధ్యత అని చెప్పారు. వికలాంగులకు వోటు హక్కు సహా అన్ని రాజ్యాంగ హక్కులు ఉన్నాయని, సంతానోత్పత్తి, కుటుంబ నియంత్రణ విషయాల్లో సరైన సమాచారాన్ని చేరవేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. వికలాంగులు సమస్యల కోసం టోల్ ఫ్రీ నంబర్ 14416 కు కాల్ చేయవచ్చని, న్యాయ సలహాల కోసం 15100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడ్వకేట్ లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు, పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెరుగుదల, సమస్యలపై ఉద్యమిస్తాం

## – సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫర్ అసోసియేషన్, అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య




గోదావరిఖని. డిసెంబర్ 05(ఆకాంక్ష) : సింగరేణి ఆల్,రిటైర్డ్ కార్మికుల ఫెన్షన్ పెరుగుదల, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించనున్నామని సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తెలిపారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య, ప్రధానకార్యదర్శి పట్నం సత్యనారాయణ మాట్లాడుతూ సింగరేణిలో రిటైర్డ్ అయిన కార్మికులకు సరైన ఫెన్షన్ లేక వారి జీవనం అధ్వాన్నంగా మారిందన్నారు. ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం 3 శాతం ఉన్న రికవరీ 7 శాతంకు పెంచడం జరిగింది కానీ ఫెన్షన్ మాత్రం 25 శాతమే ఉందని అన్నారు. కనీస ఫెన్షన్ 15 వేలుగా పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ఫెన్షన్ లు ప్రభుత్వానికి భారం అవుతున్నాయని 2030 తర్వాత ఫెన్షన్ రాదనే రీతిలో మాట్లాడడం జరిగిందని దీనిపై సింగరేణి ఫెన్షన్ దారులంతాఉద్యమించనున్నామని తెలిపారు. ఈనెల 27 న సెంటినరీ కాలనీలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న రిటైర్డ్ కార్మికులను ఏకం చేయడం కోసం సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఒక కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. రిటైర్డ్ కార్మికులకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించాలని, తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వేగోలపు మల్లయ్య, చెలకల జవహర్,ఎండీ. రఫీక్,గుర్రాల శంకర్,సిద్ధి రాజమల్లు, మహబూబ్ ఖాన్, రంగిశెట్టి వెంకన్న, శంకర్, సమ్మయ్య, లక్ష్మీనారాయణ, కనకరాజ్, మల్లేష్, పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు

## – పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్...






పెద్దపల్లిబ్యూరో. డిసెంబర్–05(ఆకాంక్ష) : నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..డిసెంబర్ 6న పిఓ, ఎపిఓ లకు శిక్షణ అందిస్తున్నామని, అదే సమయంలో ఫారం 14 అందించిన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఓటర్ వివరాలు ఓటరు జాబితాలో మార్క్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఆలాట్ చేసిన పోలింగ్ అధికారులందరూ విధులకు హాజరయ్యే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు.పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాలోని మొదటి విడత పోలింగ్ నందు 4 సర్పంచ్ స్థానాలు, 210 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, 95 గ్రామ పంచాయతీలు, 670 వార్డు లకు డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలని అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జోన్ డీఐజీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్పీ




నాగర్‌కర్నూల్.డిసెంబర్05(ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ జిల్లా కొత్త ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ శుక్రవారం ఉదయం జోగులాంబ గద్వాల జోన్ డీఐజీ ఎల్.హెచ్. చౌహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా డీఐజీ గారు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. భేటీ సందర్భంగా ఇద్దరు అధికారులు జిల్లాలోని ప్రస్తుత క్రైమ్ పరిస్థితులు, సున్నిత ప్రాంతాల్లో భద్రతా చర్యలు, ప్రజల రక్షణ, చట్టం–శాంతి భద్రతల నిర్వహణ వంటి ముఖ్యాంశాలపై చర్చించారు. ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతల పరిరక్షణ పై ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. జిల్లాలో నేరాల నియంత్రణ, పోలీసు సేవల మెరుగుదల, ప్రజలతో సమన్వయం, మహిళల భద్రత, సైబర్ నేరాల పర్యవేక్షణ వంటి రంగాల్లో మరింత దృష్టి పెట్టాలని డీఐజీ సూచించినట్లు సమాచారం.ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, ప్రజల భద్రతే తమ మొదటి ప్రాధాన్యతగా పనిచేస్తామని, పోలీసు వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేస్తామని తెలిపారు.




# సబితం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా నూనె సరోజన రమేష్ హామీలు

పెద్దపల్లిబ్యూరో. డిసెంబర్ 05(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం సబితం గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న నూనె సరోజన రమేష్ గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామాభివృద్ధి తన ఏకైక లక్ష్యమని తెలిపారు. మాటల కంటే చేతలతో నిరూపణ చేయాలని సంకల్పంతో ముందుకు వస్తున్నానని ఆమె మీడియాతో పేర్కొన్నారు.గ్రామ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యంగా మంచినీటి సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు శాశ్వత చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను సక్రమపరిచేది తానేనని, అవసరమైన చోట సీసీ రోడ్లు వేయిస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రతి వీధిలో వీధి దీపాలు ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో చీకట్లు లేకుండా చేస్తానని చెప్పారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు సులభంగా అందేలా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తానని సరోజన రమేష్ తెలిపారు. పెన్షన్లు, ఇళ్లు, రేషన్ కార్డులు వంటి పథకాల విషయంలో ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు.యువత చదువు, ఉపాధిపై కూడా దృష్టి పెడతానని ఆశ్వాసన ఇచ్చారు. గ్రామంలోని బడిని మరమ్మతులు చేసి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యకలాపాలు చేపడతానని తెలిపారు. గ్రామ ప్రజల ఆశీర్వాదం లభిస్తే సబితం గ్రామం ముఖచిత్రాన్ని మార్చి చూపిస్తానని నూనె సరోజన రమేష్ నమ్మకం వ్యక్తం చేశారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ పై అవగాహన కార్యక్రమం



మంథని.డిసెంబర్ 05(ఆకాంక్ష) : స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ పై అవగాహన కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా డీసీపీ బి. రాంరెడ్డి, ఏసీపీ ఎం. రమేష్ లు మంథని మండలంలోని కొన్ని సంక్లిష్టమైన పోలింగ్ కేంద్రాలలో చేపట్టారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల సమయం లో ఓటర్లు చేయవలసిన పనులు మరియు చేయకూడని పనులు వివరించారు. పోలింగ్ భూతుల వద్ద పాటించాల్సిన నియమ నిబంధనలు గురించి తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మంథని సీఐ బి. రాజు, %వా×% లు డి.రమేష్ సాగర్ పాల్గొని చిన్న ఓదెల, గోపాల్‌పూర్, రాచపల్లి గుంజపడుగు గ్రామాలలోని కీలకమైన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు బాల వైజ్ఞానిక్ ఇన్స్పైర్ అవార్డ్స్...




పెద్దపల్లిబ్యూరో. డిసెంబర్ 05(ఆకాంక్ష) : పెద్దపల్లి జ్యోతి నగర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జరిగిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన్ 2025 మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ లో పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు వాటర్ కన్సర్వేషన్ మరియు మేనేజ్మెంట్ విభాగంలో జూనియర్ స్థాయిలో ఎన్. సాద్వి జెసి ఆరవ తరగతి ప్రథమ స్థానం, సీనియర్ స్థాయిలో కే శృతి ప్రియ 9వ తరగతి ద్వితీయ స్థానం సాధించి కామారెడ్డి లో జరిగే రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు. ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యతోపాటు వైజ్ఞానిక రంగంలో కూడా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని, రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ ప్రపంచాన్ని, టెక్నాలజీని ఎదుర్కొనే విధంగా విద్యార్థులను తయారు చేసే విద్యను అందిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులను అభినందించి ప్రశంస పత్రాలు, అవార్డ్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీ దేవి , ప్రిన్సిపాల్ విజయ్ , గైడ్ టీచర్ సదానందం మరియు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# ముస్త్యాల గ్రామంలో సుంకరి మహేందర్ అభివృద్ధి పంథా

## - ప్రజాసేవే ధ్యేయంగా ముందడుగు



గోదావరిఖని డిసెంబర్ 05 (ఆకాంక్ష) : ముస్త్యాల గ్రామంలో 2013 నుంచి 2018 వరకూ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల జాబితాతో పాటు గ్రామ అభ్యున్నతిని అగ్రస్థానానికి తీసుకెళ్లాలనే సంకల్పంతో సర్పంచ్ అభ్యర్థిగా సుంకరి మహేందర్ (మహేష్) ముందుకు వస్తున్నట్లు తెలియజేశారు. ప్రజా సేవ పట్ల తనకున్న తపనతో, గ్రామంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి సువాసన అందుకోవాలన్న లక్ష్యంతో ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని గ్రామస్తులను కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. గతంలో 2013లో గ్రామంలోని ప్రధాన చెరువులకు పూడికతీత అవసరం ఏర్పడిన నేపథ్యంలో, ప్రభుత్వం సహకారంతో పాటు గ్రామ పంచాయతీ నిధులను వినియోగిస్తూ చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. చెరువుల నీటిస్థాయి పెరుగడంతో రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చి, వంచనకు గురైన భూభాగాలు పునర్‌సేద్యం అయ్యాయి. గ్రామ రైతాంగం ఆర్థికంగా పునరుత్తేజం పొందినట్లు రైతులు వెల్లడించారు. వ్యవసాయం పునరుజ్జీవించడం గ్రామ అభివృద్ధిలో కీలక భాగమైంది. అలాగే గ్రామంలోని అంతర్గత వీధులన్నింటికీ సీసీ రోడ్లు వేశారని, వర్షాకాలంలో ఏర్పడే సమస్యలను నివారించేందుకు శాస్త్రీయ పద్ధతిలో సైడ్ డ్రైనేజీలను నిర్మించారని మహేందర్ తెలిపారు. మట్టిబాటలు, చిత్తడి వీధులు గ్రామంలో పూర్తిగా నిష్క్రమించాయని, ప్రాంభిక దశలో ప్రారంభించిన పనులు గ్రామస్తుల సహకారంతో వేగవంతంగా పూర్తి చేశారన్నారు. డ్రైనేజీలతో చెదురుమదురు నీరు నిల్వ కాకుండా ఉండటం వలన గ్రామ ఆరోగ్య పరిస్థితుల్లో తెలివైన మార్పు జరిగింది. దీంతో పాటు గ్రామంలోని అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు కొత్త పింఛన్‌లు మంజూరు అయ్యేలా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రేషన్ కార్డు లేని కుటుంబాలకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కొత్త రేషన్ కార్డులు జారీ చేయించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించి, ప్రాథమిక సహాయ పథకాలను అందుబాటులో కల్పించారు. సంక్షేమ పథకాల అమల్లో పారదర్శకత పట్టుదలతో కొనసాగించానని మహేందర్ తెలిపారు. అలాగే గ్రామంలోని నిరుద్యోగ యువతకు ఇండస్ట్రియల్ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఆయన వివరించారు. గ్రామ యువత జీవనోపాధికి మార్గం సుగమం కావడంతో, ఉద్యోగావకాశాల కొరకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి చాలావరకు తగ్గిందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. యువతలో ఆత్మవిశ్వాసం పెరిగినట్లు, గ్రామంలో నైపుణ్య శిక్షణాబయోభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇది ఇలా ఉంటే గ్రామంలో ఏళ్ల తరబడి ప్రజలను కలవరపెట్టిన తాగునీటి సమస్యను నిర్మూలించేందుకు పలు బోర్లు వేశామని, వాటికి మోటార్లను అమర్చించి ఇంటింటికి తాగునీరు చేరేలా పంపింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయించామని మహేందర్ వెల్లడించారు. వేసవి కాలంలో కూడా నీటి సమస్య లేకుండా గ్రామం బాగుపడేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తాగునీరు స్వచ్ఛంగా ఉండేందుకు తగిన శుభ్రతా చర్యలను నిరంతరం కొనసాగించామని చెప్పారు. గ్రామం అభివృద్ధి చెందితేనే ప్రజల జీవనం మెరుగుపడుతుందని ప్రజా సేవ చేసే అవకాశాన్ని మరొకసారి ఇవ్వాలని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని మహేందర్ కోరారు.

ముస్త్యాల గ్రామంలో అందరికీ సమాన న్యాయం, సమాన అభివృద్ధి, సమాన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నానని మహేందర్ అన్నారు. "ప్రజా సేవే లక్ష్యంగా, గ్రామాభివృద్ధే ధ్యేయంగా" పనిచేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుంకరి మహేందర్ మీ అమూల్య ఓటు ముద్రను %ుఎ% రిమోట్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో నన్ను గెలిపించాలని మీ ఆశీస్సులు మీ నమ్మకం నా బలం" అని గ్రామస్తులను కోరుతున్నారు.

# ముస్త్యాల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రాజేశ్వరరావుకు ప్రజాభిమాన వెల్లువ








రామగిరి. డిసెంబర్ 05(ఆకాంక్ష) : రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న నడిపెల్లి రాజేశ్వరరావు ఇంటింటి ప్రచారంలో వేడి పెరుగుతోంది. ప్రజల ఆశీర్వాదం తమపై ఉన్నదని, గెలిచిన యెడల గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలోని ప్రతీ వీధి, ప్రతి ఇల్లును సందర్శిస్తూ రాజేశ్వరరావు ప్రజలను పలకరించిన తీరు ఓటర్లను ఆకట్టుకుంది. "ప్రజలే నా బలం%ౌ% ప్రజలే నా ఆశ్రయం. మీ ఆశీర్వాదం నాతో ఉంటే ఏ పన్నాగం నా విజయాన్ని అడ్డుకోలేదు" అని ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. ప్రచారంలో భాగంగా గ్రామస్తులు మహిళలు, యువత, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. గ్రామ సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కట్టుబడి ఉంటానని రాజేశ్వరరావు హామీ ఇచ్చారు. తన నామినేషన్ వేసిన తర్వాత ఆయన ప్రచారానికి వేగం పెంచి, గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కలిసి తమ అభిప్రాయాలను తెలుసుకోవడం, అభివృద్ధి ప్రణాళికలను వివరించడం కొనసాగించారు. ముస్త్యాలలో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. పోరాట పటిమ కలిగిన నాయకుడిగా, అందరితో కలిసిమెలిసి పనిచేసే వ్యక్తిగా రాజేశ్వరరావుపై గ్రామస్తులలో విశ్వాసం వ్యక్తమవుతోంది. "ముస్త్యాలకు మరింత అభివృద్ధిని తీసుకురావాలంటే రాజేశ్వరరావును గెలిపించాలి" అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ప్రచారంలో మహిళలు అధికంగా పాల్గొనడం విశేషం. వారి సమస్యలు తెలుసుకుని ప్రత్యేక పథకాలు అమలు చేసే విషయంలో ప్రాధాన్యం ఇస్తానని అభ్యర్థి హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థి రాజేశ్వరరావుకు గ్రామంలో ప్రజానీకం నుండి లభిస్తున్న ఆదరణ ఎన్నికల వేడిని మరింతగా పెంచుతోంది. ముస్త్యాల గ్రామ సర్పంచ్ పదవికి జరుగుతున్న పోటీలో తనదైన ముద్ర వేసే వ్యక్తిగా రాజేశ్వరరావు నిలుస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు నమ్ముతున్నాయి. గ్రామంలో శాంతి%–%సమగ్రతతో పాటు సర్వాంగాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేసిన నడిపెల్లి రాజేశ్వరరావు ఎన్నికల ప్రచారాన్ని మరింత బలపరుస్తూ ముందుకు సాగుతున్నారు.

# గోదావరిఖనిలో ఆకస్మిక వాహన తనిఖీలు

## - శాంతిభద్రత కాపాడేందుకే ముందస్తు చర్యలు: సీఐ ఇంద్రసేన రెడ్డి



గోదావరిఖని. డిసెంబర్05(ఆకాంక్ష) : బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం (బ్లాక్ డే) నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతిభద్రతా చర్యలను బలోపేతం చేస్తూ గోదావరిఖని వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో పోలీసులు ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు. ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్, రమేశ్‌నగర్, తిలక్‌నగర్ 5 ఇంక్లైన్, అడ్డంగుంటపల్లి, మార్కండేయ కాలనీ, బస్టాండ్ ప్రాంతాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు ప్రయాణికుల వివరాలను సేకరించారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను ప్రత్యేకంగా నిలిపివేసి సోదాలు చేపట్టి వివరాలు నమోదు చేసినట్టు పోలీసు అధికారులు తెలిపారు. పట్టణంలోని ప్రధాన జంక్షన్‌లు, కీలక కాలనీలు, మసీదులు, దాదాపు అన్ని సున్నిత ప్రాంతాల వద్ద కఠిన నిఘా కొనసాగుతుందని ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి పేర్కొన్నారు. ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం, శాంతిభద్రత పరిరక్షణ లక్ష్యంతోనే ఈ వాహన తనిఖీలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐలు రమేష్, భూమేష్, అనూష, స్పెషల్ పార్టీ సిబ్బంది, బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ కళాకారునికి ఘన సన్మానం



నాగర్ కర్నూల్. డిసెంబర్ 05(ఆకాంక్ష) : కళాకారుడు, కళామతల్లి సేవలో తరిస్తూ తన జీవిత సమస్యలను మరచి ఆత్మానందాన్ని పొందుతాడని శాసనమండలి సభ్యులు, ప్రజాకవి గోరేటి వెంకన్న అన్నారు. కందనూలు కళా సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఘంటసాల 103వ జయంతి సందర్భంగా స్థానిక గాయనీ గాయకులచే ఘంటసాల గానలహరి అనంతరం సీనియర్ కళాకారుడు కస్ప కేశవాచారిని కళాసేవా ప్రపూర్ణ అనే బిరుదుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1980 సంవత్సరం నుండి పౌరాణిక నాటకాలకు పునర్ వైభవం తీసుకురావడానికి కేశవాచారితో కలిసి తను కృషి చేశానని అనేక వ్యయప్రయాసాల కోర్చి టికెట్ తో ఆ కాలంలో నాటకాలు ప్రదర్శించామని, ఆ విషయంలో కేశవాచారి పాత్ర ఘణనీయమైనదని అన్నారు. నాటక ప్రదర్శించాలనే తపనే తప్ప కష్టనష్టాలు, కుటుంబ బాధ్యతలు ఆ సమయంలో మరిచి పోవడం, నాటకములో తమ పాత్రకు ప్రాక్టీసు చేయడం, ప్రదర్శించడం అదే కళాకారునిగా తమకు ఆత్మానందాన్ని ఇచ్చేదని అన్నారు. మిత్రుడు కేశవాచారి ఎంతోమంది పౌరాణిక నాటక గురువులకు ఆశ్రయమిచ్చి ఈ ప్రాంతంలో ఎందరో కళాకారులు తయారు కావడానికి కృషి చేశారని ఆనాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు. అటువంటి కళాసేవకుని గుర్తించి కందనూలు కళా సేవా సమితి వారు కళాసేవా ప్రపూర్ణ బిరుదుతో సత్కరించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ మండలి సభ్యులు ముచ్చర్ల దినకర్, జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి సీతారాం నాయక్, జిల్లా నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షులు ఆర్.సత్యం, సీనియర్ కళాకారులు కందనూలు కళా సేవా సమితి వ్యవస్థాపక సభ్యులు కెందర్ల అరుణ్ కుమార్, డి రాములు, ఎస్.సురేష్ బాబు, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బి. నర్సింహారెడ్డి, జి.మురలీధర్ రావు, సభ్యులు, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పాండుచారి, జిల్లా స్వర్ణకారుల సంఘ అధ్యక్షులు నాగరాజుచారి, గాయని గాయకులు ఇద్రిష్, కృష్ణ, నర్సింహులు, శ్రీనివాసులు, చంద్రశేఖర్, టి.కె.చారి, సునందచారి, రమేష్, సరిత, ఉదయమ్మ, యాదమ్మ, వెంకట్రావమ్మ, కేశవాచారి కుటుంబ సభ్యులు, వివిధ కళా సంస్కృతిక సంఘ ప్రతినిధులు సంగీత అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జంగపల్లి గ్రామంలో ఇద్దరు భార్యల నామినేషన్లతో సంచలనం



సిద్ధిపేట. డిసెంబర్05(ఆకాంక్ష) : సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట-భూంపల్లి మండలంలోని జంగపల్లి గ్రామంలో సర్పంచ్ నామినేషన్ల దాఖలు డ్రామా ఆసక్తికర మలుపులు తిరిగింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఇద్దరు భార్యలను సర్పంచ్ పదవికి నామినేషన్లు వేయించడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. నామినేషన్ పత్రాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే స్క్రూటినీలో తిరస్కరించే అవకాశం ఉందన్న భయం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇదే అంశం ఇప్పుడు గ్రామం మొత్తం ఆసక్తితో గమనిస్తున్న వినూత్న ఎన్నికల సంఘటనగా మారింది. నామినేషన్ల దాఖలు గడువు ముగియడంతో పోటీలో మిగిలింది ఈ రెండు సవతులే. నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసేలోపు వీరిలో ఎవరు నామినేషన్ ఉపసంహరించుకుంటే సర్పంచ్ పదవి ఏకగ్రీవం కానుంది. ఉపసంహరణకు అంగీకరించక పోతే ఇద్దరు భార్యల మధ్యనే హోరాహోరీగా సర్పంచ్ ఎన్నిక జరగనుంది. గ్రామస్తులు ప్రస్తుతం ఈ రాజకీయ పరిస్థితిని నవ్వులతో ఊహాగానాలతో ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. తన ఇద్దరు భార్యల నామినేషన్లను ఒకేసారి వేయించిన భర్త చర్య వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఇప్పుడు గ్రామ రాజకీయాలకు హాట్ టాపిక్ అయింది. గ్రామ పెద్దలు, అభిప్రాయ నాయకులు ఇది జంగపల్లిలో ఎన్నడూ లేని ఎన్నికల వాతావరణం అని చెబుతున్నారు. నామినేషన్ పత్రాల్లో సాంకేతిక లోపాల కారణంగా ఏదైనా ఒక్క నామినేషన్ రద్దయితే మరొకటి నిలబడేలా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భర్తకు చేరువైన వర్గాలు చెబుతున్నాయి. అంతే కాకుండా, గ్రామంలో ఇంతకు ముందు కుటుంబ సభ్యులే ఒక పదవికి పోటీ పడిన ఘటనలు ఉన్నా, ఇద్దరు భార్యలు ఒకే పదవికి నామినేషన్ దాఖలు చేయడం మాత్రం ఈ ప్రాంతంలో ఇదే తొలిసారి. దీంతో జంగపల్లి పేరు ఇప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలో ఉంది. గ్రామ ప్రజలు ఇద్దరు భార్యలతో నామినేషన్లు వేయించిన ఈ సంఘటనను విచిత్రంగా, ఆసక్తికరంగా ముద్ర వేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఉపసంహరణ గడువు ముందు చివరికి ఏ భార్య నామినేషన్ ఉపసంహరిస్తుందనేది ఆసక్తికర ప్రశ్నగా మారింది. కుటుంబ పెద్దలు, స్థానిక నాయకులు, బంధువులు ఈ విషయంపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఏదేమైనా గ్రామ సర్పంచ్ పదవిని ఏ భార్యదగ్గర ఉంచాలన్న సందిగ్ధంలో ఉన్న భర్త నిర్ణయం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జంగపల్లి గ్రామంలోని ఈ రాజకీయ పరిస్థితి మరోసారి గ్రామాల రాజకీయాల్లో కుటుంబ సంబంధాల ప్రభావం ఎంత ఉంటుందో చూపిస్తూ నిలిచింది. ఎన్నికల ప్రక్రియ ఇంకా కొనసాగుతుండగా చివరికి ఏ భార్య పోటీలో కొనసాగుతుంది, ఏ భార్య ఏకగ్రీవానికి మార్గం సుగమం చేస్తుంది అన్నది చూడాల్సి ఉంది.

# పంచాయతీ ఎన్నికల్లో శ్రీధర్ బాబు బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి



మంథని. డిసెంబర్ 05(ఆకాంక్ష) : పంచాయతీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబులు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ ప్రజలను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో సక్రమంగా అమలు చేయుటకు నీతి నిజాయితీ గల అభ్యర్థులను ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించి మీ మీ గ్రామాల సంపూర్ణ అభివృద్ధికి దోహదం చేసుకునేందుకు సహకరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు, కాంగ్రెస్ మద్దతిస్తున్న అభ్యర్థుల వ్యతిరేకంగా పనిచేసే కాంగ్రెస్ నాయకులపై పార్టీ పరంగా చర్యలు ఉంటాయని బీసీ సెల్ నాయకుడు గోటికార్ కిషన్ జీ తెలిపారు.

# మంగనూరు చెక్‌పోస్ట్ వద్ద ఎస్పీ సంగ్రామ్ సింగ్ పర్యవేక్షణ...



నాగర్‌కర్నూల్.డిసెంబర్ 05(ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలని జిల్లా పోలీసు వ్యవస్థ కట్టుదిట్టమైన చర్యలను అమలు చేస్తోంది. ఈ క్రమంలో బిజినపల్లి మండలం మంగనూరు వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్టిక్ చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ శుక్రవారం ఉదయం ప్రత్యక్షంగా పరిశీలించారు.ఎస్పీ తన పర్యటనలో చెక్‌పోస్ట్ వద్ద నిర్వహిస్తున్న వాహనాల తనిఖీల విధానాన్ని సంపూర్ణంగా పరిశీలించారు. వివిధ వర్గాలకు చెందిన వాహనాలు ఈ మార్గం ద్వారా తరచూ ప్రయాణం చేయడం కారణంగా ఎన్నికల సమయంలో అక్రమ రవాణాకు అవకాశం ఉన్నదని గుర్తుచేస్తూ, డ్యూటీ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.తనిఖీలకు సంబంధించిన రిజిస్టర్‌లు, వాహనాల వివరాలు, తనిఖీ అనంతర ఎంట్రీలు వంటి అంశాలను నిశితంగా పరిశీలించిన ఎస్పీ, ఎక్కడైనా నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న ఈ సమయంలో అక్రమ డబ్బు, అక్రమ మద్యం, విలువైన వస్తువులు, నిషేధిత పదార్థాల రవాణా జరిగే అవకాశాన్ని పూర్తిగా అరికట్టేందుకు 24 గంటలపాటు కఠిన తనిఖీలు కొనసాగించాలని సూచించారు. ప్రతి వాహనం, ప్రతి వ్యక్తిని పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే వదలాలి. అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులు, వాహనాలు ప్రత్యేకంగా విచారణ చేయాలి. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ఏ చర్య జరిగినా వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ చెక్‌పోస్ట్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. చెక్‌పోస్ట్ వద్ద పనిచేస్తున్న సిబ్బంది విధులు, పహారా బృందాలు, రాత్రి పర్యవేక్షణ, వాహనాల నమోదు విధానాలను కూడా ఈ సందర్భంగా అధికారులు సమగ్రంగా సమీక్షించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికత, భద్రతా ప్రమాణాలకు ఎస్పీ ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంతో చెక్‌పోస్ట్ వద్ద కట్టుదిట్టమైన వాతావరణం నెలకొంది.పోలీసు శాఖ చేపట్టిన ఈ చర్యలతో ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని, ఎన్నికలు ప్రశాంతంగా, ఎలాంటి అనుచిత ప్రభావం లేకుండా సాగేందుకు ఈ చర్యలు దోహదపడతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# వైజ్ఞానిక ప్రతిభకు నిలువెత్తు నిదర్శనంగా నాగసానిపల్లి విద్యార్థిని హర్షిని



మెదక్.డిసెంబర్05(ఆకాంక్ష) : మెదక్ జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో నాగసానిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని హర్షిని ప్రదర్శించిన ప్రాజెక్టు అందరి దృష్టిని ఆకర్షించింది. "జీవితాలను కాపాడే చేతి కర్ర" అనే ఆధునిక ఆవిష్కరణతో ఆమె తన ప్రతిభను చాటుకొని జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి విద్యారంగం సహా స్థానికులను గర్వపడేలా చేసింది. నాగసానిపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు అశోక్ కుమార్ గైడెన్స్‌తో రూపొందించిన ఈ ప్రాజెక్టు సాధారణ కర్రలా కనబడినా, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షకంగా వ్యవహరించే విధంగా రూపొందించబడింది. ఈ చేతి కర్రలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థ సైరన్ అలారం, లైట్ సిగ్నల్, జంతువులను భయపెట్టే శబ్ద వ్యవస్థలతో కూడి ఉంది. హర్షిని వివరించిన ప్రకారం..ఈ ప్రత్యేక హ్యాండ్ స్టిక్ సహాయంతో కోతుల దాడుల నుండి,పాముల నుంచి వీధి కుక్కలతో పాటు మిగతా అడవి జంతువుల నుంచి మనుషులు తమను తాము రక్షించుకోవచ్చు.వ్యవసాయం చేస్తున్నప్పుడు రైతులకు తరచుగా ఎదురయ్యే అడవి పందుల వంటి జంతువుల దాడులను తగ్గించడంలో కూడా ఇది ఎంతో ఉపయోగకారమని హర్షిని వివరించింది. మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో ఎదురయ్యే అత్యవసర పరిస్థితుల్లో కర్రలో అమర్చిన హెచ్చరిక సైరన్ వారు ప్రమాదాలను ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తుందని హర్షిని తెలిపింది. ప్రమాదాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉండే వృద్ధులు, పక్షవాతం వచ్చిన వారు, చూపు లేని వారు కూడా ఈ హ్యాండ్ స్టిక్‌ను ఉపయోగించి రోడ్డు ప్రమాదాలు, జంతువుల దాడులు వంటి ప్రమాదాల నుంచి రక్షించుకోవచ్చని ఆమె పేర్కొంది. మెదక్ జిల్లా స్థాయి ప్రదర్శనలో ఎన్నో పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నప్పటికీ, హర్షిని ఆలోచనాత్మకంగా, సామాజిక సమస్యలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ ప్రాజెక్టు జ్యూరీ సభ్యులను ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్టు రోజువారీ జీవితంలో అతి అవసరమైనదిగా భావించిన నిపుణులు, ఆమె సృజనాత్మకతను అభినందించారు. విద్యార్థిని హర్షిని సాధించిన ఈ విజయంపై ప్రధానోపాధ్యాయులు నజీరుద్దీన్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది హర్షినిను అభినందిస్తూ ఆమె భవిష్యత్తులో మరిన్ని అద్భుత ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు. గ్రామస్థులు, స్థానిక ప్రజలు కూడా ఆమె ప్రతిభను కొనియాడి, జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పంచాయతీ ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

**- మొదటి విడత పోలింగ్ జరిగే మండలాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్...**



మంథని,డిసెంబర్-05(ఆకాంక్ష) : పంచాయతీ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మొదటి విడత పోలింగ్ జరిగే కమాన్ పూర్ , రామగిరి మంథని ,ముత్తారం, శ్రీరాంపూర్ మండలాల లోని ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల సంబంధించి డిసెంబర్ 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.బ్యాలెట్ పత్రాల ముద్రణ పంపిణీ నిబంధన ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, రిసెప్షన్ సెంటర్లో వద్ద ఏర్పాట్లు పై కలెక్టర్ పలు సూచనలు చేశారు.అనంతరం మంథని పట్టణంలోని శ్రీపాద మార్గ్ 4 లైన్ విస్తరణ పనుల కోసం అలైన్మెంట్ ను కలెక్టర్ పరిశీలించి ట్రెంచ్ కట్టింగ్ పనులు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంటే మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జడ్పీ సీఈఓ నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నోబెల్ హై స్కూల్ విద్యార్థికి జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రథమ బహుమతి



గోదావరిఖని. డిసెంబర్ 05(ఆకాంక్ష) : రామగుండం %చీూజ% లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో నోబెల్ హై స్కూల్ పెద్దకల్వల విద్యార్థికి జిల్లా ప్రథమ బహుమతినీ %ఙజుూ% శారద చేతులమీద బహుమతి తీసుకున్నారు.నోబెల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న సిరి మౌని 8వ తరగతి చదువుతున్న పల్లవి ప్రియదర్శిని లు వేస్ట్ మేనేజ్మెంట్ అనే అంశంపై ఉపాధ్యాయుల యమున మరియు షబానా సహాయంతో ప్రాజెక్టు నిర్వహించారు. దీనిలో వాడి పడేసిన ప్లాస్టిక్ పదార్థాలను సేకరించి ప్రాసెస్ చేసి డాంబర్ తో కలిపి రహదారులను నిర్మించవచ్చు. దీనివలన వాతావరణ కాలుష్యం తగ్గించవచ్చునని నిరూపించినారు. ప్రధానోపాధ్యాయురాలు మరియు కరస్పాండెంట్ ప్రనితా మోహన్ రాజాలు వీరిని అభినందించారు.

# విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెల పాఠశాలలను పరిశీలించాలి

**- పాఠశాల పర్యవేక్షణలో అభ్యాసన అభివృద్ధి అమలు పై సమీక్ష నిర్వహించినజిల్లా కలెక్టర్..**

పెద్దపల్లిబ్యూరో, డిసెంబర్-05(ఆకాంక్ష) : విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెల పాఠశాలలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాఠశాల పర్యవేక్షణలో అభ్యాసన అభివృద్ధి అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... పిల్లల్లో అభ్యాసనాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి మండల విద్యాధికారులు (%వీజుూ%) లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెలా పాఠశాలలను పరిశీలించి, సమీక్ష చేయాలని ఆదేశించారు.పెద్దపల్లి జిల్లాలోని 14 మంది మండల విద్యాధికారులు, 36 మంది కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, తమ పరిధిలోని పాఠశాలలలో ప్రతి నెలా మానిటరింగ్ నిర్వహించి, బోధనా ప్రక్రియలో ఉన్న లోటుపాట్లను గుర్తించి, సమీక్షా నివేదికను సిద్ధం చేసి, జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి సిలబస్‌ను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని, అలాగే స్టడీ అవర్స్‌ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కోరారు (%వీఅఎశ్రీఅఅవ ూంంవంంఎవత్%) యొక్క ఆన్‌లైన్ డేటా ఎంట్రీని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు.అకాడమిక్ ప్యానల్ బృందాలు ఇటీవల పాఠశాలలలో నిర్వహించిన పరిశీలనలో ఉపాధ్యాయుల బోధనా తీరు,పాఠశాల నిర్వహిస్తున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యం,తరగతి గదిలో గమనించిన లోపాలు ఉపాధ్యాయులకు ఇచ్చిన మెరుగుదల సూచనలు అంశాలపై సమగ్ర నివేదికను పరిశీలించామని కలెక్టర్ అన్నారు. తదుపరి, ఆ సూచనలు పాఠశాలలో అమలు అయ్యి అభ్యాసన ఫలితాల్లో ఎంత మేర మెరుగుదల వచ్చింది అనే అంశాలను ఒక నెల తరువాత తిరిగి పరిశీలించాలని, అదేవిధంగా, ప్రతి పాఠశాలను నిరంతరం మానిటర్ చేస్తూ, అవసరమైన సందర్భంలో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. హెడ్మాస్టర్లతో కూడా ప్రత్యేకంగా నెలవారీ సమీక్షలు నిర్వహించి, పాఠశాల ప్రగతిపై పూర్తి వివరాలను అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం. షేక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

**ప్రజల్లో నమ్మకం ఎన్నికల్లో శాంతి భద్రత కోసమే ఫ్లాగ్‌మార్చ్ : ఏసీపీ రవి కుమార్**



మంచిర్యాల,డిసెంబర్ 5(ఆకాంక్ష) : రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను సంపూర్ణ శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో భద్రత చర్యలు మరింత పటిష్ఠం చేశారు. ఈ క్రమంలో నేన్నాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేన్నాల్, మైలారం గ్రామాల్లో గురువారం విస్తృతంగా ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఫ్లాగ్ మార్చ్‌లో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ స్వయంగా పాల్గొని, పోలీసు బృందాలతో కలిసి గ్రామ వీధులు, ప్రధాన రహదారులు, వాడలను సందర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజల్లో భద్రతాభావం మెరుగుపడాలని, చట్టం-సువ్యవస్థ కాపాడడమే పోలీసుల ముఖ్య ధ్యేయమని ఏసీపీ రవి కుమార్ స్పష్టం చేశారు. ప్రజల ప్రతి ఓటు విలువైనదని, ఎవరికీ బెదిరింపులు, ఒత్తిడి, డబ్బు పంపిణీ వంటి అక్రమాలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తును అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఫ్లాగ్‌మార్చ్ ద్వారా ప్రజల్లో పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్న నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యమని వివరించారు.ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నిఘా పెంచుతూ, రోజు-రాత్రి పెట్రోలింగ్‌ను మరింతగా పెంచుతున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఎలాంటి తప్పుదారి ప్రవర్తనలు, అలజడి సృష్టించే చర్యలు సహించబోమని హెచ్చరించారు. ప్రజలు స్వేచ్ఛగా, భయంలేని వాతావరణంలో ఓటు వేసేందుకు కావాల్సిన పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఏసీపీ చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ బెల్లంపల్లి రవి కుమార్, సీఐ హనుక్, తాళ్లగురిజాల ఎస్ఐ, నేన్నాల్ ఎస్ఐ సహా 35 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కోర్టును పట్టణ పరిధిలో నిర్మించాలి

**అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మాణం పెట్టలేదు**




పెద్దపల్లిబ్యూరో. డిసెంబర్ 05(ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణ పరిధిలోనే జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్ నేతృత్వంలోని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ పై అవిశ్వాస తీర్మాణం పెట్టలేదని, ఆయనను తొలగించలేదని, తాత్కాలికంగా మాత్రమే అధ్యక్షుడిపై ఏడాదికాలం పాటు సస్పెన్షన్ వేటు వేశామని వివరణ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా సభ్యులకు సరైన సమాచారంలేకుండా వ్యక్తిగత ప్రయోజనాలకోసం పనిచేయడం వల్లే మెజారిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి లకిడి భాస్కర్ ను అధ్యక్ష పదవి నుండి తప్పించడం జరిగిందని తెలిపారు. రాఘవాపూర్ వద్ద కోర్టు నిర్మాణం చేపట్టే తీర్మాణంపై బార్ అసోసియేషన్ సభ్యులెవరు సంతకాలు చేయలేదని, మొదటి నుండి ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అసోసియేషన్ తో సంబంధంలేని వ్యక్తులతో సంతకాలు చేయించి తీర్మాణాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర అధికారులకు మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ సమర్పించారని పేర్కొన్నారు. అసత్య ప్రచారాలు చేస్తే శాశ్వత బహిష్కారానికి గురికావల్సి వస్తుందని శ్రీనివాస్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఎక్కడైనా కోర్టు నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని, అలా కాదని రాఘవాపూర్ లో కోర్టు ప్రతిపాదనలను అమలుచేస్తే ఎదురిస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సభ్యులు రెడ్డి శంకర్, బొంకూరి శంకర్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతిసింగ్, మామిడిపల్లి శరత్ కుమార్, లవన్ కుమార్, రెడ్డి నర్సింగ్, తాని నరేష్, ఆసరి రమేష్ యాదవ్, ఉద్దెండ నవీన్, పాతర్ల శివ, బొండ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# వలస కూలీల పిల్లలను గుర్తించండి

## - ప్రతి ఒక్కరిని బడిలో చేర్పించాలి - వారి చదువుకు అన్ని విధాలా చర్యలు
## - ఇటుక బట్టీల యజమానులు సహకరించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



(ఆకాంక్ష న్యూస్)

కరీంనగర్, డిసెంబర్ 05 : జిల్లావ్యాప్తంగా వలస కూలీలు, కార్మికుల పిల్లలను గుర్తించి వారిని ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల విద్యాధికారులు, ఇటుక బట్టీలు, పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సాధారణంగా వలస కూలీలు ఎక్కువగా పనిచేసే చోటే వర్క్ సైట్ స్కూళ్లు ప్రారంభిస్తారని తెలిపారు. కానీ పిల్లలకు పాఠశాల వాతావరణం ఉండాలనే ఉద్దేశంతో వారి కుటుంబాలకు సమీపంగా ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక తరగతిలో బోధిస్తున్నామని అన్నారు. ఇటుక బట్టీలు, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను గుర్తించి ఈ బడిలో చేర్పించాలని ఆదేశించారు. వారికి పోషకాహారం, దుస్తులు, పుస్తకాలు అందిస్తామని తెలిపారు. ఇటుక బట్టీల యజమానులు వారి సాయంగా పిల్లలకి రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. గత ఏడాది సుమారు 500 మంది వలస కూలీల పిల్లలను ఈ పాఠశాలల్లో చేర్పించి విద్య అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఏడాది మరింత శ్రద్ధతో ప్రత్యేక పాఠశాలలపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రత్యేక పాఠశాలల్లో చేరిన వలస కార్మికుల పిల్లలకి ఇంగ్లీషులో బోధించాలని సూచించారు. భవిష్యత్తులో వారికి చదువు పట్ల శ్రద్ధ పెరిగి ఎక్కడికి వెళ్ళినా చదువుకునే ఉత్సాహం ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. బడి బయట ఉన్న పిల్లలను కూడా గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. ఇప్పటికే 185 మంది పిల్లలను గుర్తించినట్లు విద్యాధికారులు తెలిపారు.

**పదవ తరగతి విద్యార్థులపై దృష్టి పెట్టాలి**

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండల విద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో మండల విద్యాధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పదవ తరగతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రత్యేక అధికారులు పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్పెషల్ క్లాస్ లను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు స్లిప్ టెస్టులు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. మండల విద్యాధికారులు వారానికి రెండు సార్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలను సందర్శించాలని ఆదేశించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలోని పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో కనీసం 20 మంది పిల్లల నమోదు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని వాటిని విధిగా ఉపయోగించాలని పేర్కొన్నారు. స్నేహిత ఫిర్యాదుల పెట్టెలను ప్రతి పాఠశాలలో తప్పక నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల్లో విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

## - శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

(ఆకాంక్ష న్యూస్)

కరీంనగర్, డిసెంబర్ 05 : అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య బోధించడంతో పాటు పిల్లల ఆరోగ్యం, పోషణపై అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తారని, అందువల్ల అంగన్వాడిలో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలుగునూర్ లోని కాకతీయ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటపాటలతో కూడిన అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంగన్వాడీల్లో పిల్లల బరువులు, ఎత్తు కొలుస్తూ వారు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూస్తారని అన్నారు. పోషకాహారంతో పాటు ఆలనా పాలన చూసే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానాలు, ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ కేంద్రాల నుంచి ఉచితంగా మందులు స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు 4 ఏ. ఎన్. సి పరీక్షలు చేయించుకోవాలని, ఎంతో ఖరీదైన టిఫా వంటి స్కానింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య పరీక్షలు, ప్రసవాలు చేయించుకోవడం ద్వారా డబ్బు ఆదాతో పాటు ఆరోగ్యం బాగుంటుందని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ శ్రీలత, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, డిహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ శ్రీలత, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి, మెప్మా డీఎంసీ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు, విద్యార్థులకు ప్రత్యేక దంత వైద్య క్యాంపులు

## - క్యాంపుల నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలి
## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

(ఆకాంక్ష న్యూస్)

కరీంనగర్, డిసెంబర్ 05 : జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక దంత వైద్య క్యాంపుల ద్వారా ఉచిత వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ దంత వైద్యుల బృందాన్ని ఆదేశించారు. ఇందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి దంత వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక క్యాంపు ద్వారా ఉచిత దంత వైద్య పరీక్షలు చేయాలని అన్నారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూల్, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులందరికీ దశలవారీగా దంత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. దంత సమస్యలు ఎక్కువగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తదుపరి చికిత్స అందజేయాలని అన్నారు. ఇందుకోసం ఒక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. క్యాంపుల నిర్వహణ, చికిత్స కోసం అవసరమైన దంత వైద్య సిబ్బందిని జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల నుండి డిప్యూటేషన్ ద్వారా వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దంత వైద్యులు అందించిన సేవల ప్రగతి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. సమావేశంలో ప్రభుత్వ దంత వైద్య అధికారులు రవి ప్రవీణ్ రెడ్డి, రణదీప్, ప్రవీణ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

# రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో..!

## - అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాహనాల తనిఖీలు
## - గోదావరిఖని వన్ టౌన్ సీఐలు ఇంద్రసేన రెడ్డి, రవీందర్‌ల వెల్లడి


(ఆకాంక్ష న్యూస్)



కోల్ సిటి(గోదావరిఖని), డిసెంబర్ 5 : రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా వాహనాలను తనిఖీ చేస్తున్నామని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్ పెక్టర్ లు ఇంద్ర సేనా రెడ్డి రవీందర్ లు అన్నారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ లు ఇంద్రసేనారెడ్డి, రవీందర్ ల ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని గాంధీ చౌక్, రమేష్ నగర్, తిలక్ నగర్, 5 ఇంక్లైన్, అడ్డంగుంట పల్లి, మార్కండేయ కాలనీ, బస్ స్టాండ్ ప్రాంతంలో ఎస్ఐ లు, స్పెషల్ పార్టీ, సిబ్బంది శుక్రవారం ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణంగా పరిశీలించి, ప్రయాణికుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను పోలీసులు సోదాలు చేసి వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు సీఐ లు మాట్లాడుతూ బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం (బ్లాక్ డే) నేపథ్యంలో శాంతి భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనియ సంఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలలో భాగంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. అదేవిధంగా ప్రధాన జంక్షన్‌లు, కాలనీలు, మసీదులు, ముఖ్య మైన ప్రాంతాలు చుట్టుపక్కల కఠిన నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. శాంతి భద్రత పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకు ఈ వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ వాహన తనిఖీలలో ఎస్ఐలు రమేష్, భూమేష్, అనూష, స్పెషల్ పార్టీ సిబ్బంది, బ్లూ క్లోట్స్, పెట్రోకార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇక మహిళా ఆపరేటర్లు

## - ఈపీ ఆపరేటర్లుగా ఎంపికకు సర్టిఫికెట్ల ధృవీకరణ, ఇంటర్వ్యూల నిర్వహణ



(ఆకాంక్ష న్యూస్)

కొత్తగూడెం, డిసెంబర్ 5 : సింగరేణిలో ఓపెన్ కాస్ట్ గనుల్లో కూడా మహిళా కార్మికులకు అవకాశం కల్పించాలన్న సీఎండీ ఎన్.బలరామ్ ఆలోచన మేరకు సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్‌గా/బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు సింగరేణి యాజమాన్యం తొలిసారిగా ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి అవకాశం కల్పిస్తోంది. ఇటీవలనే దరఖాస్తులకు ప్రకటన చేయగా మొత్తం 43 మంది మహిళా కార్మికులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో నుండి ఇంటర్వ్యూలకు 35 మంది హాజరయ్యారు. శుక్రవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఎంపిక కమిటీ సభ్యులు జీఎం (సీపీపీ) ఏ.మనోహర్, జీఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జీఎం (ఓసీమపీ) పి.ఎలిషా, సీఎంఓ ఆర్. కిరణ్ రాజ్ కుమార్, జీఎం (హెచ్ఆర్‌డి) ఆర్. విజయ ప్రసాద్, జీఎం (ఎంఎస్) బొజ్జా రవి మహిళా అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ, సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఆదేశాల మేరకు మహిళలు ఏ రంగంలోనైనా పురుషులతో సమానంగా పనిచేయగలరు అనే ఉద్దేశంతో ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించటం జరిగిందని ఇది ఒక గొప్ప అవకాశం కనుక ఎంపికైన అభ్యర్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన మహిళా అభ్యర్థులకు మెడికల్ పరీక్షల అనంతరం సిరిసిల్లలోని తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ ఆధ్వర్యంలో హెవీ గూడ్స్ వెహికల్/హెవీ మోటార్ వెహికల్ విభాగంలో 30 రోజుల శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 డిసిగ్నేషన్ తో పోస్టింగ్ ఇస్తారని అధికారులు తెలిపారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం సంస్థ ఛైర్మన్ చొరవతో సింగరేణి చరిత్రలో తొలిసారి కల్పించబడిందని, సింగరేణి మహిళా ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వ్యక్తిగత అభివృద్ధితో పాటు కంపెనీ అభివృద్ధికి కూడా పాటుపడాలని వారు కోరారు



# తెలంగాణ రాష్ట్రంలోకి అనుమతులు లేకుండా ధాన్యం తీసుకురాకండి

## - గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా పటిష్ట భద్రత - కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

(ఆకాంక్ష న్యూస్)

సూర్యాపేట, డిసెంబర్ 5 : తెలంగాణ రాష్ట్రంలోకి అనుమతి పత్రాలు లేకుండా ధాన్యం వాహనాలలో తరలిస్తున్నారని, అట్టి వాహనాలు 1 ట్రాక్టర్, 7 లారీలపై కేసులు నమోదు చేశామన్నారు. సూర్యాపేట సివిల్ సప్లై అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకున్నామని, ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా ఆరు చెక్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగిందని, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని మీడియా సమావేశంలో శుక్రవారం డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పలు కీలక విషయాలు వెల్లడించారు. సూర్యాపేట జిల్లాలో విడతల వారీ ఎన్నికల పై పకడ్బందీగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. కోదాడ నియోజకవర్గంలో 120 గ్రామపంచాయతీలలో 77 సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా బందోబస్తు ఉంటుందన్నారు, ఎన్నికలపై, శాంతి భద్రతల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ ద్వారా కళాజాత బృందం ద్వారా గ్రామాలలో తిరుగుతూ ప్రజలను చట్టాలపై చైతన్యం చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని అన్నారు. జిల్లాలో నేర చర్యలను అరికట్టేందుకు పోలీసు అప్రమత్తంగా వ్యవహరిస్తుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కోదాడ నియోజకవర్గంలో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసి కోదాడ సబ్ డివిజన్ పరిధిలో కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గంలలో శాంతి భద్రతలు, (1) ఎన్నికల నిర్వహణ (2) ధాన్యం అక్రమ రవాణాపై సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ ఆదేశాల మేరకు ఆరు చెక్ పోస్టు ఏర్పాటు చేశామని అట్టి చెక్పోస్టుల వద్ద 24 గంటల పోలీస్ తనికి కొన సాగిస్తామన్నారు. అన్ని వాహనాలను క్షుణంగా పరిశీలిస్తామని, పహారా ప్రత్యేక బృందాలు, మొబైల్ పార్టీలు పని చేస్తాయని చట్టాన్ని ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని తెలిపారు. గతంలో జరిగిన ఎన్నికలలో కేసులు నమోదు అయిన పట్ల ప్రతేక నిఘా,ముఖ్యంగా గ్రామాల్లో యువత ఎన్నికల కోడ్ ఉల్లంఘింప జేసికోని వారి జీవితాలను నాశనం చేసు కోవద్దని, గ్రామాలలో వివిధ పార్టీల మాజీ ప్రజా ప్రతినిదులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు, డీజేలు నిర్వహించరాదని అనుమతి తప్పనిసరి అని తెలిపారు. విజయోత్సవ ర్యాలీలకు పర్మిషన్ లేదని, సాధారణ ర్యాలీకి సైతం పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని, తీసుకొని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, సబ్ డివిజన్ పరిధిలో సీసీ కెమెరాల నిఘా ఉంటుందని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, అట్టి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే ప్రకటనలు, మెసేజ్లు పెట్టరాదని, మద్యం పంపిణి తో ఓటర్లను మభ్య పెట్టరాదని బలవంతపు బెదిరింపులు చేపట్టి ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని, 100% ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# బీసీ రిజర్వేషన్లపై ఆత్మహత్యకు పాల్పడిన సాయి ఈశ్వర్‌కు నివాళులర్పించిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు

(ఆకాంక్ష న్యూస్)



మేడ్చల్ మల్కాజిగిరి, డిసెంబర్ 5 : బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఆడుతున్న నాటకాలకు విసుకు చెందిన జగద్గిరిగుట్ట బీరప్పనగర్ నివాసి సాయి ఈశ్వర్, గురువారం రాత్రి బోడుప్పల్‌లోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడగా, రాత్రి నుంచి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. సాయంత్రం సాయి ఈశ్వర్ మృతదేహానికి జగద్గిరిగుట్టలోని ఆయన నివాసంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌తో పాటుగా శాసనమండలి ఛైర్మన్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్‌తో పాటుగా స్థానిక నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# ఒక్క రూపాయికే దహన సంస్కారాలు నిర్వహించాలి

## - ఏవోకు వినతి పత్రం సమర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు



(ఆకాంక్ష న్యూస్)

జగిత్యాల, డిసెంబర్ 05 : జగిత్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబాలలో మరణించిన వారికి జగిత్యాల పురపాలక సంఘం ద్వారా ఉచిత దహన సంస్కారాలు నిర్వహించాలని భారత్ సురక్ష సమితి నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబాలలో మరణించిన వారికి మున్సిపల్ ద్వారా ఉచితంగా దహన సంస్కారాలు నిర్వహించాలని కోరారు. . జగిత్యాల పట్టణంలో చాలామంది నిరుపేద కుటుంబాలకు చెందిన కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే స్థానిక స్మశాన వాటికలలో దహన సంస్కారాల నిర్వహణ చాలా ఖర్చుతో కూడుకుంటుందని తెలిపారు. స్మశానాలను నిర్వహించే వ్యక్తులు కట్టెలు, ఇతర సామాగ్రి కోసం సుమారు 10 వేల నుండి 15 వేల వరకు డిమాండ్ చేస్తుండడంతో నిరుపేదలు ఆ ఆర్థిక భారాన్ని మోయలేక, మానసిక వేదనకు గురవుతూ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్మశానాల నిర్వహణ మున్సిపల్ వారికి అప్పగించి నిరుపేదలకు ఉచితంగా దహన సంస్కారాలు చేసే ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. కరీంనగర్ కార్పొరేషన్ లో ఒక్క రూపాయికే దహన సంస్కారాలు నిర్వహించే పథకం అమలులో ఉన్నందున అలాంటి పథకాన్ని జగిత్యాలలో అమలు చేసి నిరుపేదలకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్, ఏసీఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస్ చారి, వేముల దేవరాజం నరేందుల శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న గాదాసు భూమన్న, అను మల్ల భుజంగం, బండారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

# కోదాడ లో మీసేవ కేంద్రంపై మీసేవ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

(ఆకాంక్ష న్యూస్)



సూర్యాపేట, డిసెంబర్ 5 : సూర్యాపేట జిల్లా కోదాడలోని మీసేవ కేంద్రాన్ని ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (మీసేవ) కమిషనర్ టి. రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అకస్మాత్తుగా కమిషనర్ సందర్శించడం తో కేంద్రంలో ఒకసారిగా హడావుడి నెలకొంది. సేవల నిర్వహణ, రుసుముల వసూళ్లు, టోకెన్ విధానం, డిజిటల్ రికార్డులు తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా కమిషనర్ కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న సేవలను వివరంగా ఆరా తీశారు. రిజిస్టర్ పరిశీలన, లాగిన్ రిపోర్టులు, పని వేళల్లో పారదర్శకత, వేగవంతమైన సేవలపై ఆయన సిబ్బందిని ప్రశ్నించారు. సర్వీస్‌లను సమయానికి అందిస్తున్న తీరు, ప్రజలతో స్టాఫ్ ప్రవర్తన, పని తీరు చూసి కమిషనర్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకంగా కేంద్ర నిర్వాహకుడు కొనసాగిస్తున్న క్రమశిక్షణ, సేవలపై చూపుతున్న నిబద్ధతను మెచ్చుకున్న కమిషనర్, అందరి సమక్షంలో మీసేవ నిర్వాహకుడికి సన్మానం చేసి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. నియమ నిబంధనలు పాటిస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందిస్తున్న మీసేవ కేంద్రాలు రాష్ట్రానికి ఆదర్శం. ఇక్కడి టీమ్ పనితీరును అభినందించాల అన్నారు. కమిషనర్ తనిఖీ, సన్మానం జరుగుతుండగా ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను వివరించారు. కొద్ది నిమిషాలు వారితో మాట్లాడి, అవసరమైన దిశలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. కోదాడలో మీసేవ సేవలు మరింత మెరుగు పడతాయన్న నమ్మకం తో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట కోదాడ ఆర్డిఓ సిహెచ్. సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, ఈడియం గఫూర్ అహ్మద్, డిస్టిక్ మేనేజర్ సైదా నాయక్, మీసేవ నిర్వాహకుడు కొదుమూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కృషి

## - నాందేడ్ నుండి శబరి యాత్ర వెళ్లే స్వాములకు ప్రత్యేక రైలు

(ఆకాంక్ష న్యూస్)



జగిత్యాల, డిసెంబర్ 05 : కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ బోగోజీ ముకేశ్ ఖన్నా గత కొన్ని రోజుల నుండి నాందేడ్ నుండి వయా జగిత్యాల మీదుగా అయ్యప్ప స్వాముల కొరకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలనీ, రైల్వే అధికారులకు, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విన్నవించడం జరిగింది. మంత్రి అడ్లూరి వెంటనే స్పందించి దక్షిణ మధ్య రైల్వే జిఎంతో మాట్లాడి ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రైల్వే అధికారులు విషయం రైల్వే శాఖ ఉన్నతాధికారులకు తెలపటంతో ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. ఈ నెల డిసెంబర్ 24, జనవరి 07 తేదిలలో నాందేడ్ నుండి కొల్లం వరకు, (శబరిమల) వెళ్లే స్వాముల కొరకు ప్రత్యేక రైలు అందుబాటులో ఉండనుంది. ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినందుకు అయ్యప్ప స్వాములు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఆరోగ్యం



## ఉద్యోగులలో పెరుగుతున్న ఒత్తిడితో హార్ట్ స్ట్రోక్స్ .. జాగ్రత్త!

ప్రస్తుత సమాజంలో గుండెజబ్బుల ప్రమాదం రోజు రోజుకి పెరిగిపోతుంది. ముఖ్యంగా నగరాలు, పట్టణాలలో, అందులోనూ ఉద్యోగాలు చేసేవారిలో విపరీతంగా పెరుగుతున్న ఒత్తిడి అనేక అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా ఇది అకస్మాత్తుగా గుండెపోటు రావడానికి కారణమవుతుంది. గుండె జబ్బుల ప్రమాదం బాగా పెరగటానికి ముఖ్యమైన కారణంగా ఒత్తిడి మారుతుంది.వేగవంతమైన జీవనశైలి మరియు ఒత్తిడితో కూడిన పని రెండు గుండెపోటు రావడానికి ప్రధాన కారణాలని వైద్యులు చెబుతున్నారు. ఆరోగ్య నిపుణులు దీర్ఘకాలిక ఒత్తిడి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఒత్తిడి కారణంగా మన శరీరంలో చెడు హార్మోన్ల విడుదల జరుగుతుంది. ఒత్తిడి అడ్రినలిన్ వంటి హార్మోన్ల విడుదలను ప్రేరేపిస్తుంది, ఇది గుండె స్పందన రేటు మరియు రక్తపోటును పెంచుతుంది. కాలక్రమేణా, ఇది ధమనులను దెబ్బతీస్తుంది మరియు గుండెపోటుకు దారితీస్తుంది.

పని ఒత్తిడి తోను, అనారోగ్యకరమైన జీవన శైలితో హార్ట్ స్ట్రోక్స్ అయితే చాలామంది నగర జీవనం అలవాటు పడిన వారు విపరీతమైన పని ఒత్తిడి తోను, అనారోగ్యకరమైన జీవన శైలి తోను జీవిస్తూ ఆరోగ్యాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదు. ఫలితంగా సడన్ గా హార్ట్ స్ట్రోక్ వంటి ప్రమాదాలు వచ్చి ఇబ్బంది పడాల్సి వస్తుంది. ముఖ్యంగా సమతుల్యమైన ఆహారం తీసుకోకపోవడం, వ్యాయామం లేకపోవడం, తగినంత నిద్రపోకపోవడం వంటి అనేక కారణాలు నగరాలలో పనిచేసే ఉద్యోగులలో సర్వసాధారణం. ఇలా చేస్తే ఒత్తిడి నుండి ఉపశమనం ఇక ఈ అలవాట్లు గుండెపైన తీవ్రమైన ఒత్తిడిని కలిగించి హార్ట్ స్ట్రోక్ రావడానికి ప్రధాన కారణంగా మారుతున్నాయి. ఈ ప్రమాదాలను తగ్గించడానికి ఉద్యోగాలు చేసేవారు క్రమబద్ధమైన జీవన శైలిని అలవర్చుకోవాలని చెబుతున్నారు వైద్యులు. ప్రతిరోజు వ్యాయామం చేయడం, సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవడం, ఏడు నుంచి ఎనిమిది గంటలపాటు నిద్రపోవడం, ధ్యానం, యోగా వంటి కార్యక్రమాలతో ఒత్తిడిని తగ్గించుకోవచ్చని, వర్క్ లైఫ్ ను, రియల్ లైఫ్ ను బ్యాలెన్స్ చేయవచ్చని చెబుతున్నారు.

ఒత్తిడి తగ్గించటానికి ఈ చర్యలు ప్రయోజనకరం ఉద్యోగాలు చేసేవారు వెల్‌నెస్ ప్రోగ్రామ్‌లు మరియు అనువైన పని గంటలను ప్రోత్సహించడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు . ధ్యానం మరియు యోగా వంటి ఒత్తిడి నిర్వహణ చర్యలు కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. గుండె సమస్యలు రాకుండా ఉండాలంటే ఆరోగ్య స్థితిపై అవగాహన మరియు జీవనశైలి మార్పుల అవసరాన్ని హైలైట్ చేస్తోంది.

## ఆంధ్రా స్పెషల్ గోంగూర పచ్చడి

గోంగూరకు,ఆంధ్రాకు విడదీయలేని అనుబంధం ఉంది. గోంగూరను ఆంధ్రమాత అని కూడా పిలుస్తుంటారు..శాకంబరీ దేవీ ప్రసాదం అని కూడా గోంగూరను చెబుతుంటారు. గోంగూర రుచి చూడని తెలుగువారు ఉండరు అంటే ఆశ్చర్యం లేదు. అయితే గోంగూరను ఎప్పుడూ చేసే పద్ధతిలో కాకుండా ఓ సారి స్పెషల్ గా పల్లీలు, నువ్వులతో కలిపి ట్రై చేసి చూడండి. ఈ స్పెషల్ పచ్చడి అన్నంలోకి, ఇడ్లీలోకి, దోశెలోకి ఎంతో రుచికరంగా ఉంటుంది. ఇది కేవలం రుచిలోనే కాదు, ఆరోగ్య ప్రయోజనాల్లోనూ ముందుంటుంది. ఈ పచ్చడిని వారం రోజుల వరకు ఫ్రిజ్ లో నిల్వ చేసుకోవచ్చు. దాని పోషక విలువలను పూర్తిగా పొందడానికి తాజాగా తయారుచేసుకుని తినడం మంచిది. ఆంధ్రా స్పెషల్ గోంగూర పల్లీ నువ్వుల పచ్చడిని మీ ఇంట్లోనే ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

గోంగూర పల్లీ నువ్వుల పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు -నువ్వులు -పల్లీలు -నూనె -ధనియాలు -ఆవాలు -జీలకర్ర -గోంగూర ఆకు -పచ్చి శెనగపప్పు -కరివేపాకు -వెల్లుల్లి -పచ్చిమిర్చి -ఉల్లిపాయ -ఎండుమిర్చి -ఇంగువ.

గోంగూర పల్లీ నువ్వుల పచ్చడి తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి 2 టేబుల్ స్పూన్ల పల్లీలు వేసి చిట్లినిచ్చాక అందులోనే 2 టేబుల్ స్పూన్ల నువ్వులు వేసి తక్కువ మంట మీద నువ్వులను కూడా చిట్లనివ్వాలి. -తర్వాత స్టవ్ ఆఫ్ చేసేయండి. వేయించిన నువ్వులు,పల్లీలు చల్లారిన తర్వాత వాటిని మిక్సీ జార్ లో వేసి మెత్తగా పొడి చేసుకోండి. -తర్వాత స్టవ్ మీద కడాయిలో పావు కప్పు నూనె వేడి చేసి ఇందులో పిడికెడు వెల్లుల్లి రెబ్బలు వేసి



పొంగనివ్వాలి. ఇప్పుడు ఇందులో 15 పచ్చిమిరపకాయలు వేసి ఇవి మెత్తబడి,రంగుమారేదాకా వేయించాలి. -మిరపకాయ రంగు మారాక అందులో 2 పెద్ద పిడికెళ్ల గోంగూర ఆకు అందులో వేసి 2 నిమిషాలు అలా వదిలేయండి. -తర్వాత మూతతీసి బాగా కలిపి 1 నిమిషం పాటు మూతపెట్టి 10 నిమిషాలు ఉడికించాలి.

ఇప్పుడు ఈ మిశ్రమాన్ని మిక్సీ జారులో వేసి ఆపి ఆపి గ్రైండ్ చేసుకోండి లేదా రోట్లో దంచుకోవచ్చు. కాస్త బరకగా ఉండాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ లో 6 టేబుల్ స్పూన్ల ఆయిల్ వేడి చేసి అర టీస్పూన్ ధనియాలు నలిపి వేయండి,అర టీస్పూన్ ఆవాలు,అర టీస్పూన్ జీలకర్ర,2 ఎండు మిరపకాయల ముక్కలు వేసి ఇవి రంగు మారేదాకా వేయించాలి. -ఎండుమిర్చి రంగు మారడం ప్రారంభమైన తర్వాత అందులో 1 టేబుల్ స్పూన్ పచ్చి శెనగపప్పు, 1 టేబుల్ స్పూన్ మినపప్పు, 10 వెల్లుల్లి రెబ్బలు వేసి అవి ఎర్రబడేదాకా వేయించాలి. -తర్వాత అందులో 1 రెబ్బ కరివేపాకు, కొద్దిగా ఇంగువ వేసి కలిపి బరకగా గ్రైండ్ చేసుకున్న గోంగూర పచ్చడి, ప్లేట్ లో పక్కన ఉంచిన పల్లీ నువ్వుల పొడి, రుచికి తగినంత ఉప్పు, పావుటీస్పూన్ పసుపు వేసి కలిపి 2-3 నిమిషాలు ఉడికించాక 2 చెంచాల ఉల్లిపాయ తరుగు కొంచెం వేసి కలిపి స్టవ్ ఆపేయండి. అంతే సూపర్ టేస్టీ గోంగూర పల్లీ నువ్వుల పచ్చడి రెడీ.

## పల్లీలు,కొబ్బరి లేకుండా ఇడ్లీలోకి స్పెషల్ చట్నీ..డజను ఇడ్లీ తినడం గ్యారెంటీ..ఎలా చేసుకోవాలంటే



ఇడ్లీ, దోశ వంటి అల్పాహారాలకు చట్నీ లేనిదే పూర్తి అవ్వదు. సాధారణంగా మనం ఇడ్లీలు చేసుకుంటే అందులోకి పల్లీ చట్నీ లేదా కొబ్బరి చట్నీ తయారు చేసుకుంటాం. మరికొందరు అయితే షేర్వా కూడా తయారుచేస్తుంటారు. తెలంగాణలో అయితే ఇడ్లీలోకి మటన్ కూడా కాంబినేషన్ గా తీసుకుంటారు. అయితే ఇడ్లీలోకి ఎన్నో రకాల చట్నీలు ఉన్నప్పటికీ, ఉల్లిపాయ-టొమాటో చట్నీకి ఒక ప్రత్యేక స్థానం ఉంది. దీని పులుపు, కారం, తీపి సమ్మేళనం రుచిని అద్భుతంగా పెంచుతుంది. ఇది తయారు చేయడం సులభం, పైగా ఆరోగ్యానికి కూడా మంచిది. ఇడ్లీలోకి స్పెషల్ ఉల్లిపాయ టమాటో చట్నీ ఎలా తయారుచేయాలో ఇక్కడ చూడండి. ఆనియన్ టమాటో చట్నీ తయారీకి కావాల్సిన పదార్థాలు -ఆయిల్ -కరివేపాకు -ఉల్లిపాయ -టమాటో -శెనగపప్పు -పోపు దినుసులు -ఎండుమిరపకాయలు -వెల్లుల్లి -అల్లం -చింతపండు -ఉప్పు -పసుపు -జీలకర్ర ఆనియన్ టమాటో చట్నీ తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద ఒక కడాయి పెట్టి అందులో 1 టేబుల్ స్పూన్ ఆయిల్ వేసి వేడి చెయ్యాలి. -ఆయిల్ వేడెక్కిన తర్వాత మీ కారానికి తగినట్లు 8-10 ఎండుమిరపకాయలు వేసి వేయించి ఓ ప్లేట్ లోకి తీసి పక్కన పెట్టుకోండి.

-తర్వాత అదే కడాయిలో మిగిలి ఉన్న నూనెలో రెండు ఉల్లిపాయలు కట్ చేసి వేయండి. ఉల్లిపాయలు 50 శాతం వరకు ఫ్రై చేసుకుంటే సరిపోతుంది. -ఉల్లిపాయలు సగం వేగిన తర్వాత అందులో 3 పండిన టమాటోల ముక్కలు, పావు స్పూన్ పసుపు, చిన్న అల్లం ముక్క వేసి ఒకసారి కలిపి మూతపెట్టి టమాటోలు మెత్తగా ఉడికేదాకా ఉడికించుకోవాలి. మధ్య మధ్యలో మూతతీసి కలుపుతూ ఉండాలి. అందులో కొంచెం చింతపండు వేసి 1 నిమిషం తర్వాత స్టవ్ ఆపేసి చల్లారనివ్వాలి. -తర్వాత మిక్సీ గిన్నెలో వేసి చింతపండు, వేయించిన ఎండుమిర్చి, 6 వెల్లుల్లి రెబ్బలు, రుచికి సరిపడా ఉప్పు, అర స్పూన్ జీలకర్ర, 4 స్పూన్ల పుట్నాల శెనగపప్పు వేసి ఒకసారి గ్రైండ్ చేసుకోండి. -తర్వాత ఫ్రైచేసుకున్న ఉల్లిపాయ,టమాటో కూడా మిక్సీ గిన్నెలో ఉన్న పొడిలో వేసి తగినన్ని నీళ్లు పోసి మెత్తగా గ్రైండ్ చేసి ఓ బౌల్ లోకి తీసుకోండి. కావాలనుకుంటే కొద్దిగా నీళ్లు పోసుకోండి. చట్నీ కొంచెం లూస్ గా ఉంటేనే బాగుంటుంది. -తర్వాత స్టవ్ మీద మరో గిన్నె పెట్టి అందులో అర టేబుల్ స్పూన్ ఆయిల్ పోసి వేడి చేసి పోపు దినుసులు, ఎండుమిరపకాయలు వేసి ఫ్రై చేయాలి,చివర్లో ఇందులో కొంచెం కరివేపాకు కూడా వేసి ఫ్రై చేసుకోండి. -ఇప్పుడు ఈ తాళింపు మొత్తాన్ని చట్నీలో వేసి కలుపుకోండి. అంతే ఇడ్లీలోకి రుచికరంగా ఉండే ఆనియన్ టమాటో చట్నీ రెడీ.

## అన్నం మిగిలిందా? అదరగొట్టే రెస్టారెంట్ స్టైల్ చికెన్ ఫ్రైడ్ రైస్



మిగిలిపోయిన అన్నంతో అనేక రకాల వంటకాలను తయారుచేసుకోవచ్చు. మిగిలిన అన్నంతో పులిహోర, టమాటో రైస్, దోశ వంటివి మన తెలుగువాళ్లు ఎక్కువగా తయారుచేస్తుంటారు. అయితే మిగిలిన అన్నంతోనే రుచికరమైన చికెన్ ఫ్రైడ్ రైస్ తయారుచేసుకోవచ్చని మీకు తెలుసా? ఇది మీ వంటగదిలోని ఆహార వ్యర్థాలను తగ్గించడమే కాకుండా మీ కుటుంబానికి నోరూరించే, పోషకమైన భోజనాన్ని అందిస్తుంది. మీ అభిరుచికి తగ్గట్టుగా కూరగాయలను, సాస్ లను మార్చుకోవచ్చు. నచ్చిన ఏ కూరగాయలనైనా ఇందులో ఉపయోగించుకోవచ్చు. మిగిలిపోయిన అన్నంతో చికెన్ ఫ్రైడ్ రైస్ ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

తయారీకి కావాల్సిప పదార్థాలు -వెల్లుల్లి తరుగు - 1 టేబుల్ స్పూన్ -కారం - సరిపడా -పసుపు -చిటికెడు -మిరియాల పొడి - సరిపడా -సోయా సాస్ - ఒకటిన్నర టీస్పూన్ -ఉల్లిపాయ - 1 - బీన్స్ - 3 -గరం మసాలా - 1/4 టీస్పూన్ -బోన్ లెస్ చికెన్ - 300 గ్రాములు -ధనియాల పొడి - 1/2 టీస్పూన్ -మొక్కజొన్న పిండి - 2 టీస్పూన్లు -ఉప్పు - రుచికి సరిపడా -అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టీస్పూన్ -నూనె - వేయించడానికి కావలసినంత -క్యారెట్ - 1 -క్యాబేజీ తురుము - కొద్దిగా -బెల్ పెప్పర్ - 1 (సన్నగా తరిగినది) -గుడ్లు - 2 -మిగిలిన అన్నం - 1 కప్పు -కొత్తిమీర - కొద్దిగా

తయారీ విధానం -ముందుగా బోన్ లెస్ చికెన్ ను శుభ్రంగా కడిగి, కారం పొడి, కొత్తిమీర పొడి, గరం మసాలా, మొక్కజొన్న పిండి, పసుపు, రుచికి తగినంత ఉప్పు, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి బాగా కలిపి 30 నిమిషాలు మ్యారినేట్ చేయండి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి వేయించడానికి కావలసినంత నూనె పోసి వేడి చేసి నానబెట్టిన చికెన్ ముక్కలను వేసి మీడియం మంట మీద 10 నిమిషాలు బాగా ఉడికించాలి. -తర్వాత చికెన్ ముక్కలను పొడిగా కోయండి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి 2 టేబుల్ స్పూన్ల నూనె పోసి వేడి చేసి తరిగిన వెల్లుల్లి వేసి బాగా వేయించాలి. -తర్వాత తరిగిన ఉల్లిపాయ వేసి బాగా వేయించాలి. ఆ తర్వాత, తరిగిన క్యారెట్లు, బీన్స్, క్యాబేజీ, బెల్ పెప్పర్స్ వేసి కొద్దిగా ఉప్పు చల్లి కూరగాయలు బాగా ఉడికినంత వరకు వేయించాలి. -తర్వాత కారం పొడి, గరం మసాలా వేసి బాగా వేయించాక అందులో గుడ్లు పగలగొట్టి కొంచెం ఉప్పు చల్లి బాగా వేయించాలి. తర్వాత మిగిలిన బియ్యం, వేయించి తరిగిన చికెన్ ముక్కలు వేసి మిరియాల పొడి, సోయా సాస్, కొత్తిమీర చల్లి అధిక వేడి మీద ఉడికించాలి. -అన్ని మసాలా దినుసులు కలిసే వరకు కలిపి మంటను ఆపివేయండి, రుచికరమైన చికెన్ ఫ్రైడ్ రైస్ రెడీ.

# సినిమా న్యూస్




# నేను అతనికి 'యస్' చెప్పాను.. పునర్నవి




బిగ్ బాస్ బ్యూటీ పునర్నవి భూపాలం గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. 'ఉయ్యాల జంపాల'తో క్యూట్ నటిగా ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించింది. బిగ్ బాస్ షోతో మరింత క్రేజ్ సంపాదించుకుంది. ముఖ్యంగా రాహుల్ సిప్లిగంజ్ తో నడిపిన ట్రాక్ అప్పట్లో పెద్ద సెన్సేషన్. అయితే షో తర్వాత సినిమాలకు కొంచెం దూరమై, చదువుల కోసం లండన్ వెళ్లిపోయింది. ఇప్పుడు సడెన్ గా ఒక గుడ్ న్యూస్ తో ఫ్యాన్స్ ను సర్ ప్రైజ్ చేసింది. చాలా కాలంగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న పునర్నవి, తన పర్సనల్ లైఫ్ గురించి ఎప్పుడూ పెద్దగా రివీల్ చేయలేదు. కానీ తాజాగా తన ఎంగేజ్మెంట్ ఫోటోలను షేర్ చేసి అందరికీ షాక్ ఇచ్చింది. "నేను అతనికి యస్ చెప్పాను" అంటూ తన కాబోయే భర్తతో దిగిన రొమాంటిక్ ఫోటోలను పోస్ట్ చేసింది. లండన్ లో ఉన్న ఆమె అక్కడే ఈ విషయాన్ని అఫీషియల్ చేసింది. ఆమె ఎంగేజ్మెంట్ చేసుకున్న వ్యక్తి పేరు హేమంత్ వర్మ. అయితే ఇక్కడో ట్విస్ట్ ఏంటంటే.. మొదట ప్రపోజ్ చేసింది పునర్నవినే అట. ఈ విషయాన్ని ఆమె స్వయంగా క్యాప్షన్ లో వెల్లడించింది. "నేను అతనికి యస్ చెప్పాను, అది కూడా ఎక్కువగా అతని కోసమే కావచ్చు, లేదా కాశ్మీర్ చలి నుంచి తప్పించుకోవడానికి కావచ్చు" అంటూ ఫన్నీగా రాసుకొచ్చింది. హేమంత్ వర్మ కూడా తన ఇన్ స్టాగ్రామ్ లో స్పందిస్తూ.. "నేను వెతుకుతున్న సబ్జెక్ట్ దొరికేసింది. నా ఫరెవర్ పార్ట్నర్. నిన్ను పెళ్లి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను" అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. వీరిద్దరూ కాశ్మీర్ లోని దాల్ లేక్ వద్ద దిగిన ఫోటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. లండన్ లో ఉంటూనే ఆమె తన లైఫ్ పార్ట్నర్ ని సెలెక్ట్ చేసుకున్నట్లు అర్థమవుతోంది. బిగ్ బాస్ తర్వాత పునర్నవి సినిమాల్లో పెద్దగా కనిపించలేదు. సైకాలజీలో హయ్యర్ స్టడీస్ కోసం లండన్ వెళ్లిన ఆమె, ఇప్పుడు అక్కడే సెటిల్ అయ్యే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. సినిమాల కంటే పర్సనల్ లైఫ్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈ నిర్ణయం చూస్తే అర్థమవుతోంది. బిగ్ బాస్ బ్యూటీ పెళ్లి పీటలు ఎక్కబోతోందని తెలిసి ఫ్యాన్స్, నెటిజన్లు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. నిశ్చితార్థం అయితే అయ్యింది కానీ, పెళ్లి ఎప్పుడు, ఎక్కడ అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ కొత్త జంట ఫోటోలు మాత్రం సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉన్నాయి. చివరగా పునర్నవి 2020లో సైకిల్ అనే సినిమాలో నటించింది. ఆ తరువాత అవకాశాలు వచ్చినా కూడా వాటికి ఓకే చెప్పలేదు.

# అవార్డ్స్ ఫంక్షన్ లో రకుల్.. ట్రెండీ లుక్ లో దర్శనమిస్తూ..



రకుల్ ప్రీత్ సింగ్.. తెలుగు, తమిళ, కన్నడ,హిందీ భాషల్లో పేరున్న హీరోయిన్.. పాకెట్ మనీ కోసం సినిమాల్లోకి వచ్చి అదే తన వృత్తిగా మార్చుకుంది.. అలా 2009లో వచ్చిన కన్నడ గిల్లి సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది రకుల్ ప్రీత్ సింగ్. ఈ సినిమాలో అనిత అనే పాత్రలో మెరిసింది.ఆ తర్వాత కెరటం అనే సినిమాతో టాలీవుడ్లోకి ఎంట్రీ ఇచ్చింది.అయితే రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఓ అవార్డ్స్ ఫంక్షన్ లో తన అందంతో అందరిని అట్రాక్ట్ చేసింది. తాజాగా ఓ అవార్డ్స్ ఫంక్షన్ లో పాల్గొన్న రకుల్ ప్రీత్ సింగ్ తన డ్రెస్సింగ్ స్టైల్ తో అక్కడున్నవారిని కట్టిపడేసింది.. ఫుల్ లెన్త్ ఫ్రాక్ ధరించిన రకుల్ ప్రీత్ సింగ్.. ఓ అవార్డు అందుకోవడం కోసం వెళ్ళినట్టు అర్థమవుతుంది. అంతేకాదు ఈ అవార్డ్స్ ఫంక్షన్లో రకుల్ ప్రీత్ సింగ్ అవార్డు అందుకున్న ఫోటో కూడా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. విషయంలోకి వెళ్తే.. రీసెంట్గా రకుల్ ప్రీత్ సింగ్.. అజయ్ దేవగన్ హీరోగా వచ్చిన దేదే ప్యార్ దే -2 సినిమాలో హీరోయిన్ గా నటించిన సంగతి మనకు తెలిసిందే. ఈ సినిమాలో ఆయేషా అనే పాత్రలో రకుల్ నటించింది.అయితే ఈ సినిమాలో నటించినందుకు గానూ తనకు మొట్టమొదటి అవార్డు వచ్చిందని రకుల్ తన సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని షేర్ చేసుకుంది. అవార్డ్ ఫంక్షన్ కి వెళ్లిన ఫోటోలను షేర్ చేయడమే కాకుండా దేదే ప్యార్ దే -2 సినిమాలోని ఆయేషాకి మొదటి అవార్డు వచ్చింది. ప్రధాన పాత్రలో ఈ సంవత్సరం అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చినందుకు.. ఈ అవార్డు వచ్చిందని థాంక్స్ చెప్తూ లవ్ సింబల్ ని పెట్టి క్యాప్షన్ లో రాసుకువచ్చింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఈ ఫోటోలో రకుల్ ప్రీత్ సింగ్ అందానికి ప్రతి ఒక్కరు ఫిదా కావాల్సిందే అంటూ ఫోటోలు చూసిన నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.అంతేకాదు రకుల్ అందానికి ఫైర్ ఎమోజీలను కామెంట్ల రూపంలో తెలియజేస్తున్నారు. రకుల్ వేసుకున్న ఆ డ్రెస్ డిజైన్ అద్భుతంగా ఉండడంతో చాలామందికి ఆ డ్రెస్ తెగ నచ్చేసింది.. దీంతో ఈమె డ్రెస్సింగ్ స్టైల్ పై కూడా కామెంట్లు చేస్తున్నారు.రకుల్ ప్రీత్ సింగ్ సినిమాల విషయానికి వస్తే.. కెరటం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రకుల్ కి వెంకటాద్రి ఎక్స్ప్రెస్ సినిమా హిట్ ఇచ్చింది.ఈ సినిమా తర్వాత రకుల్ కెరియర్ పీక్స్ కి వెళ్ళిపోయింది. ఎటు చూసినా సరే వరుస హిట్స్ పడిపోయాయి. అలా తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో స్టార్ హీరోయిన్ గా రాణించింది. కానీ ఆ తర్వాత ఈ హీరోయిన్ చేసిన సినిమాలు ఒక్కొక్కటిగా ఫ్లాప్స్ అవుతూ వచ్చాయి. దాంతో సౌత్ ఇండస్ట్రీలో పూర్తిగా అవకాశాలు కరువయ్యాయి. అంతేకాకుండా ఎప్పుడైతే నటుడు,నిర్మాత అయినటువంటి జాకీ భగ్నాని ని పెళ్లాడిందో అప్పటినుండి రకుల్ ఎక్కువగా బాలీవుడ్ ఇండస్ట్రీకే పరిమితం అయిపోయింది. అలా హిందీలో పలు సినిమాలు చేస్తూ రాణిస్తోంది. ఈ మధ్యనే దే దే ప్యార్ దే -2అనే మూవీతో మనల్నిఅలరించింది.త్వరలోనే ఈ హీరోయిన్ కొత్త సినిమాలతో కూడా మన ముందుకు రాబోతుంది.ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ చేతిలో ఇండియన్ 3 సినిమా ఉంది.

# క్రిస్మస్ రేసులో బాలయ్య.. 'అఖండ' కొత్త డేట్ ఇదేనా?



నందమూరి అభిమానులు ప్రస్తుతం గందరగోళంలో ఉన్నారు. గురువారం రాత్రి జరగాల్సిన ప్రీమియర్స్ ఆగిపోవడం, ఆ వెంటనే సినిమా వాయిదా పడటం వారికి మింగుడుపడని విషయం. థియేటర్ల వరకు వచ్చి వెనుతిరిగిన ఫ్యాన్స్, అసలు సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురుచూస్తున్నారు. ఈ సస్పెన్స్ కు ఎండ్ కార్డ్ ఎప్పుడు పడుతుందో తెలియక సోషల్ మీడియాలో రకరకాల ప్రశ్నలు వేస్తున్నారు. సినిమా ఆగిపోవడానికి కారణమైన ఆర్థిక, న్యాయపరమైన చిక్కులను పరిష్కరించుకోవడంలో నిర్మాతలు తలమునకలై ఉన్నారు. ఈరోస్ సంస్థతో ఉన్న వివాదం కోర్టు పరిధిలో ఉండటంతో, అది క్లియర్ అయితే తప్ప ముందడుగు పడదు. అయితే తెర వెనుక చర్చలు మాత్రం స్పీడ్ గానే జరుగుతున్నాయని, త్వరలోనే ఒక గుడ్ న్యూస్ వింటామని ఇండస్ట్రీ సర్కిల్స్ లో టాక్ గట్టిగానే వినిపిస్తోంది. చాలామంది ఈ వారంలోనే లేదా డిసెంబర్ 12న సినిమా వస్తుందని ఆశపడ్డారు. సమస్య చిన్నదే అయితే వెంటనే రిలీజ్ చేయొచ్చు. కానీ పరిస్థితి చూస్తుంటే ప్రమోషన్స్ కు మళ్లీ టైమ్ తీసుకుని, పర్ఫెక్ట్ గా ప్లాన్ చేయాలని టీమ్ డిసైడ్ అయినట్లుంది. అందుకే ఈ వారం, వచ్చే వారం కాకుండా కొంచెం గ్యాప్ తీసుకోవడమే బెటర్ అని భావిస్తున్నారట. హడావిడిగా వచ్చి ఇబ్బంది పడటం కంటే, కూల్ గా రావడమే మంచిదని డిసైడ్ అయ్యారు. పరిశ్రమ వర్గాల నుంచి అందుతున్న తాజా సమాచారం ప్రకారం, 'అఖండ 2: తాండవం' చిత్రాన్ని డిసెంబర్ 25న విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. క్రిస్మస్ సెలవులు కలిసి వస్తాయి కాబట్టి, ఆ డేట్ అయితేనే సేఫ్ అని భావిస్తున్నారట. అప్పటికి అన్ని లీగల్ ఇష్యూస్ క్లియర్ చేసుకుని, గ్రాండ్ గా రిలీజ్ చేయాలనేది మేకర్స్ ప్లాన్. క్రిస్మస్ బరిలో బాలయ్య దిగితే బాక్సాఫీస్ షేక్ అవ్వడం ఖాయం. ఇప్పటికే డిసెంబర్ 25న చాంపియన్, శంభాల, పతంగ్ లాంటి సినిమాలు రిలీజ్ కు రెడీగా ఉన్నాయి. ఇప్పుడు బాలయ్య ఎంట్రీ ఇస్తే పోటీలో మార్పులు రావచ్చు. మాస్ సినిమాకు పండగ సీజన్ తోడైతే కలెక్షన్స్ ఏ రేంజ్ లో ఉంటాయో మనకు తెలిసిందే.

# ఫ్లాప్ సినిమాను వెనకేసుకొచ్చిన రివాల్వర్ బ్యూటీ!



దసరా- తర్వాత కీర్తి సురేష్ కి విజయం అందని ద్రాక్షగానే మారింది. దసరా అనంతరం ఏడు సినిమాల్లో నటించింది. వాటిలో ఒకటి రెండు చిత్రాలు తప్ప మిగిలిన సినిమాలన్నీ ఫ్లాప్ అయినవే. మామన్నన్, కల్కి లాంటి చిత్రాలే విజయాలుగా కనిపిస్తున్నాయి. భోళాశంకర్ సిరెన్, రఘుతాత,బేబీ జాన్, ఉప్పుకప్పు రంబు అన్నీ ఫ్లాప్ అయిన చిత్రాలే. తాజాగా రిలీజ్ అయిన రివాల్వర్ రీటా కూడా ఆ జాబితాలో చేరిపోయింది. ఈ సినిమాపై అమ్మడు చాలా ఆశలు పెట్టుకుంది. కానీ వాటిని అందుకోవడంలో విఫలమైంది. క్రైమ్ కామెడీ చిత్రంగా రిలీజ్ అయిన సినిమా చూసి జనాలు పెదవి విరిచేసారు. రొటీన్ సినిమాతో విసుగు పుట్టించిందనే విమర్శలకు గురైంది. అయితే ఈ సినిమాలో నవ్వించడానికి తానెంతో కష్ట పడినట్లు కీర్తి తెలిపింది. ఇలాంటి పాత్రలు పోషిచడం ఆషామాషీ కాదని..కామెడీ అనేది కఠినమైన భావోద్వేగంగా పేర్కొంది. సినిమాలో ఆ పాత్ర తన వ్యక్తిత్వానికి చాలా దగ్గరగా ఉంటుందని తెలిపింది. పని ఒత్తిడిలో ఉన్నప్పుడు ఇలాంటి సినిమా తనకు రీఫ్రెష్ మెంట్ గా ఉంటుందంది. డైలాగులను బట్టీ పట్టడం..పదిసార్లు రిహార్స ల్స్ చేసి నటించే సినిమా కాదని... అనుకోకుండా సహజంగా పండిచాల్సిన కామెడీ రోల్ అని తెలిపింది. మహానటి ఇమేజ్ తో: ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు కామెంట్లు అంతే ఆసక్తికరం. ఫ్లావ్ సినిమా గురించి పాజిటివ్ గా మాట్లాడుతుందేంటి? అంటూ సందేహం వ్యక్తం చేస్తున్నారు. వరుస ఫ్లాప్ ల్లో ఉన్న కీర్తి సురేష్ తనని తాను ఈ రకంగా డిపెండ్ చేసుకుం టుందా? అంటున్నారు. రివాల్వర్ రీటాకు వచ్చిన రివ్యూలను గుర్తు చేస్తున్నారు. మరికొంత మంది కీర్తి సురేష్ ఇకపై లేడీ ఓరియేంటెడ్ సినిమాలు చేయడం మానేస్తే మంచిదని సూచిస్తున్నారు. మహానటితో కీర్తి సురేష్ కు తెలుగింట నటిగా ఎలాంటి గుర్తింపు దక్కిందోచెప్పాల్సిన పనిలేదు.మరో హిందీ సినిమా పై అప్ డేట్ లేదే: ఆనాటి సావిత్రినే వెండి తెరపై చూస్తున్నట్లు ఉందని ఎంతో మంది పాత తరం అభిమానులు కీర్తిని ఉద్దేశించి మాట్లాడేవారు. ప్రత్యేకంగా కీర్తి సురేష్ ని కలిసి మాట్లాడటానికి ఎంతో మంది ప్రయత్నించారు. కొంత మందికీర్తి సురేష్తో ఆన్లైన్లో మాట్లాడటం జరిగింది. అలాంటి అభిమానుల నుంచి అమ్మడు నేడు నెగిటివిటీనే ఎదుర్కొంటుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com